# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

సోమవారం 13, జనవరి 2025 16 పేజీలు




## నేడు భోగ భాగ్యాల భోగి పర్వదినం

ఖమ్మం కల్చరల్ జనవరి 12 ప్రభాతవార్త:
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భోగభాగ్యాల భోగి పర్వదినాన్ని సోమవారం జరుపుకునేందుకు సిద్ధమయ్యారు భోగి పండగను తెలుగు రాష్ట్రాల్లో

2వ పేజీలో...

# పల్లెల్లో పందెం కోళ్లు



## కోడిపందాల వలయంలో తెలంగాణ గ్రామాలు

- అశ్వారావుపేట-దమ్మపేట చుట్టూ కోడికత్తులే
- భారీ ఎత్తున అధికారిక ఏర్పాట్లు
- ఏలూరు జిల్లా అన్నిపల్లెల్లోనూ బిర్రులు
- మంచినీళ్ళ ప్రాయంగా రూ.కోట్ల డబ్బులు
- జూదమని-నిషేధమని-మరచిన కూటమి సర్కార్



అశ్వారావుపేట-ప్రభాతవార్త

మునుపెన్నడూ చూడని విధంగా దాదాపు ఆంధ్రా పల్లెలన్నీ కోడిపందాల కోసం ముస్తాబైపోయాయి. భారీ ఎత్తున ఆర్గనైజ్డ్ బిర్రులు అన్ని హంగులతో జూదగాళ్ళను ఆహ్వానిస్తున్నాయి. ఖరీదైన టెంట్లు-తొక్కిసలాట లేకుండా వచ్చిన వాళ్ళంతా కన్నులారా కోడికత్తుల యుద్ధాన్ని తిలకించి తరించేలా ఆ టెంట్లలో ఏర్పాట్లు, టిఫిన్లు టీలు భోజనాలు ఇలా దేనికీ కొరతలేకుండా రూ.కోట్లు ఖర్చుచేసి యుద్ధవేదికలను సిద్ధం చేశారు. అక్కడెక్కడో వేరే రాష్ట్రంలో మనకి సంబంధం లేని వాళ్ళు వాళ్ళపాట్లేవో వాళ్ళు పడుతుంటే మనకెందుకిదంతా అనుకుంటున్నారేమో.,అబ్బే కాదు కాదు మన తెలంగాణా పల్లెలూ ఆ పందాల్లో సమిధలు కానున్నాయి.

బోలెడంత డబ్బుని పోగొట్టుకోడానికి సిద్ధంగా ఉన్నాయి. ఎందుకంటే దమ్మపేట-అశ్వారావుపేట ఈ రెండు మండలాలకూ ఆంధ్రాలోని ఏలూరు జిల్లా సరిహద్దుగా ఉంటుందనే విషయం తెలియంది కాదు. దీంతో మన భూభాగంలో మన పోలీస్‌లు వాళ్ళచేతుల్లో ఉన్నంతవరకూ ఈ సంక్రాంతి కోడిపందాలను కట్టడి చేస్తున్నప్పటికీ, ఆంధ్రా దెబ్బకు ఇక ఇక్కడ ఎవరూ చేసేదేమీ కనిపించడంలేదు. ఎటు చూసినా ఓ 10 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తే చాలు. ఆంధ్రా బిర్రులు అందుబాటులో ఉంటాయి. పోలీస్ భయం లేదు.,పారిపోవడాలు.,కేసులు కోర్టులు..అంతకన్నా లేవు. అక్కడి కూటమి ప్రభుత్వమే మీఇష్టమంటూ సమాజాన్ని వదిలేసింది. ఖరీదైన సిండికేట్లు ఆర్గనైజ్ చేస్తున్నారు. జూదరులకు సకల మౌలిక సదుపాయాలు కల్పించి ఈమూడురోజులూ కోలాహలం చేయనున్నారు. కుక్కునూరు- వేలేరుపాడు-

2వ పేజీలో...




# భూ వివాదాల.. పరిష్కారానికి కృషి

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు వివాదాల పరిష్కారానికి చర్యలు
- ప్రభుత్వ భూములలో మైనింగ్ పట్ల నివేదిక అందించాలి
- నూతన చట్టానికి రూపొందించే రూల్స్ పై సలహాలు అందించాలి
- భూ వివాదాలపై రెవెన్యూ అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం బ్యూరో జనవరి 12, ప్రభాత వార్త :
రెవెన్యూ, అటవీ భూ వివాదాల పరిష్కారానికి కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి, ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ లోని తన నివాసంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో రెవెన్యూ , అటవీభూములలో ఉన్న సమస్యల పరిష్కారం, రెవెన్యూ ప్రైవేట్ వ్యక్తుల మధ్య ఉన్న భూ వివాదాల పై సమీక్షించారు. 16వ పేజీలో...

2వ పేజీలో...



## బీజాపూర్ జిల్లాలో ఎదురుకాల్పులు

- ముగ్గురు మావోయిస్టులు మృతి
- నేషనల్ ఏరియా కమిటి సభ్యులు డివిసిఎం కమిటి సభ్యుడు మృతి..?
- మద్దేడు అటవీ ప్రాంతంలో ఘటన

## ప్రభుత్వ పథకాలపై నేడు రివ్యూ సమావేశం

- హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా కలెక్టరేట్ కు చేరుకోనున్న మంత్రులు
- సమావేశానికి హాజరుకానున్న మంత్రులు భట్టి, కోమటిరెడ్డి, తుమ్మల, పొంగులేటి
- రఘునాధపాలెం లిఫ్ట్ ఇరిగేషన్‌కు నేడు శంకుస్థాపన

2వ పేజీలో...

## పొంగులేటికి తప్పిన ప్రమాదం

- మంత్రి ప్రయాణిస్తున్న కారు ముందు రెండు టైర్లు పేలడంతో ఘటన
- సురక్షితంగా పొంగులేటి
- మంత్రితో పాటు కారులో ప్రయాణిస్తున్న భద్రాచలం తెల్లం వెంకట్రావు,బొర్రా రాజశేఖర్,తుక్కూరి బ్రహ్మయ్య



2వ పేజీలో...

# ప్రభుత్వ పథకాలపై నేడు రివ్యూ సమావేశం

**ఖమ్మం జనవరి 12, ప్రభాత వార్త:**

ప్రభుత్వ పథకాల పనితీరుపై ఖమ్మం జిల్లా రివ్యూ సమావేశం జిల్లా కలెక్టరేట్ లో నేడు జరగనుంది. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు కలెక్టరేట్ కు చేరుకోనున్నారు. నేటి ఉదయం 10 గంటలకు కలెక్టరేట్లో జరిగే రివ్యూ సమావేశం లో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా తదితర ప్రభుత్వ కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. రఘునాథ పాలెం మండలానికి సాగునీరు అందించాలన్న లక్ష్యాన్ని నెరవేర్చేందుకు సభా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు లిఫ్ట్ ఇరిగేషన్ కు మంత్రులు శంకుస్థాపన చేయనున్నారు. ఐదుగురు మంత్రుల పర్యటన నేపథ్యంలో పోలీసులు ప్రతిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# నేడు భోగ భాగ్యాల భోగి పర్వదినం

(మొదటి పేజీ తరువాయి..)

ఎంతో అద్భుతంగా జరుపుకుంటారు. చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు ఈ భోగి పండుగని ఆహ్లాదకరంగా జరుపుకుంటారు. భోగినాడు సూర్యుడు ఉత్తర ఆయనం వైపు పయనం ప్రారంభిస్తారు. సూర్యుడు కొంత కాలం భూమధ్యరేఖకి దక్షిణం వైపు ప్రయాణించి ఆ తర్వాత దక్షిణం నుంచి దిశ మార్చుచుని ఉత్తరం వైపు ప్రయాణిస్తాడు. సూర్యుడు ప్రయాణించే దిక్కుని బట్టి..దక్షిణం వైపు పయనిస్తే దక్షిణానయం.. ఉత్తరం వైపు పయనిస్తే ఉత్తరాయణం అంటారు. మకర రాశిలోకి ప్రారంభ దశలో ఆ సూర్యని కాంతి సకల జీవరాశుల మీద పడడంతో మంచి జరుగుతుందని శాస్త్రం చెపుతోంది. సూర్యుడే ఆరోగ్యకారుడు ఆ ఆరోగ్యాన్ని ఇవ్వమని కోరుకునే పండుగ ఈ మకర సంక్రాంతి.. ఇక భోగ భాగ్యాలను అందించే పండుగ భోగి అని పెద్దలు చెపుతున్నారు. సుఖం, ఆనందం. సంక్రాంతి పర్వదినాల ప్రారంభంగా జరుపుకునే ఈ పండుగ చాలా ప్రాముఖ్యతను కలిగి ఉంది. భోగి రోజున పాత బట్టలు, చెత్త, పాడైన వస్తువులను భోగి మంటలో వేయడం ఆనవాయితీ. ఇది పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి, కొత్త సంవత్సరాన్ని స్వాగతించడం వంటిది. భోగి మంటలో పాత వస్తువులను వేయడం వల్ల ఇల్లు శుభ్రంగా మారి, కొత్త శక్తిని పొందుతుందని నమ్మకం. ఇది కొత్త సంవత్సరానికి ఆరంభానికి ప్రతీక. జనవరి మాసంలోచలి అధికంగా ఉండడం వలన చలిని తప్పించుకోవడం కోసం కూడా ఈ భోగి వేస్తుంటారు అని కొందరి నమ్మకం. భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో భోగి రోజు చాలా చల్లగా ఉంటుంది. భోగి మంటలు వేయడం వల్ల వెచ్చదనం లభిస్తుంది. భోగి మంటలో వేసే పిడకలు సాధారణంగా ఆవు పేడతో తయారు చేస్తారు. ఇది పంటలకు మేలు చేస్తుందని నమ్మకం. భోగి మంటలో వేయడం ద్వారా చెడు పోతుందని.. మంచి జరుగుతుందని నమ్ముతారు. భోగి రోజున కొన్ని ప్రాంతాల్లో గొబ్బెమ్మలు, ముగ్గులు వేయడం, సంక్రాంతికి కావాల్సిన పనులు మొదలు పెట్టడం వంటి ఆచారాలు ఉన్నాయి. భోగి పండుగ అనేది. పల్లెలు పట్టణాలులో ఆనందలు తెచ్చే పండుగ భోగి గా భావిస్తారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుమ్ముగూడెం నందు 1999-2000 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ( సిల్వర్ జూబ్లీ సమావేశం 25 సంవత్సరాలు ) ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ ఉపాధ్యాయులను పూలబొకేలు అందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా తమ మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. పదవ తరగతి అనంతరం సాదించిన విజయాలు, ఉన్నత చదువులు, వివిధ రంగాల్లో వారు సాధించిన విజయాలు చర్చించుకున్నారు. సమావేశం అనంతరం అందరు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు పాటలు, నృత్యాలతో అలరించారు. ఈ




కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు జగపతి, రామారావు, రాంబాబు, బద్రీనాథ్, రాజేంద్ర ప్రసాద్, రాజ్యలక్ష్మీ, పద్మ, సమావేశ నిర్వాహకులు డా. గడ్డం ఆదాము, కొత్తూరు ప్రవీణ్, పత్తి అశోక్, శివ, కరుణాకర్, బాలకృష్ణ, కామేష్, నీలిమ, యశోద, శాంతిప్రియ భానుప్రియ, బేబీ, రమాదేవి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలు వెలుగుతున్న విద్యుత్ దీపాలు

**అధికారులు తీరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**

**వీధిలైట్లకు ఆన్ ఆఫ్ స్విచ్ ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్**



**అనంతగిరి జనవరి 12 ప్రభాత వార్త:** మండల పరిధిలోనీ త్రిపురవరం గ్రామ పంచాయతీలో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్న విద్యుత్ అది కారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ కరువై వారి నిర్లక్షయాన్ని ఎత్తి చూప ుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను విద్యుత్,గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో వీధిదీపాలు నిరంతరం వెలుగుతూనే ఉంటాయి.పగలు రాత్రి తేడా లేకుండా వెలుగు తుండంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుంది.ఈ విషయంపై ఎన్నిసార్లు సంప్రదించిన విద్యుత్ అధికారులు గ్రామ పంచాయతీ అధికారులపై గ్రామపంచాయతీ అధికారులు విద్యుత్ అధికారులపై ఇరువురు ఒకరిపై ఒకరు తమకు సంబంధం లేదని చెప్పు కొస్తూ స్పందించకపోవడం శోచ నీయం. గ్రామాల్లో వీధిలైట్లు నిత్యం వెలగడంతో అనేక ప్రాంతాల్లో వీధిలైట్లు వెలగక చీకట్లోనే ప్రజలు బిక్కుబిక్కుమంటూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీలో ప్రత్యేక లైన్‌లు ఏర్పాటు చేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుంది.ప్రభుత్వం నిరంతరం విద్యుత్‌ని అందించడానికి వేలకోట్లు వెచ్చిస్తున్న.. విద్యుత్తును ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్షయంగా వ్యవహరిస్తున్నారు. ఆన్ ఆఫ్ స్విచ్లు లేక గ్రామ పంచాయతీలకు వేల రూపాయల బిల్లులు వస్తున్నాయి.ఈ భారాన్ని తిరిగి ప్రజల మీదే రుద్దుతారని వారు ఆరోపిస్తున్నారు.అధికారులు స్పందించి గ్రామాల్లో వీధిలైట్లకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పల్లెల్లో పందెం కోడి


(మొదటి పేజీ తరువాయి..)

అంకంపాలెం- రాచన్నగూడెం- జీలుగుమిల్లి- బుట్టాయగూడెం- శ్రీనివాసపురం- పుల్లేపూడి-టినర్సా పురం-చింతలపూడి-ఇలా అన్ని ఆంధ్రా గ్రామాల్లోనూ భారీ జూదాలకు రాజముద్రలు పడ్డాయి. దీంతో తెలంగాణా ఔత్సాహికులు కూడా జంకూగొంకూ లేకుండా కుతితీర్చుకోవచ్చు. పందాలు నడుస్తున్నప్పుడు బిరిలోకి వెళ్ళి చూడ్డానికి అవకాశం (రద్దీ కారణంగా) లేని వారి సౌకర్యార్థం బయట పెద్దపెద్ద స్క్రీన్లు ఏర్పాటు చేశారు. పెళ్ళిళ్లు.,ప్రధానులు..,ముఖ్యమంత్రుల బహిరంగ సభల్లో మాదిరన్నమాట. కుక్కునూరుతో సహా కొన్ని ప్రధాన కేంద్రాల్లో నిర్వహించబోతున్న కోడి పందాల వద్ద క్యాటరింగ్ కోసం ఏకంగా ఓరకంగా టెండర్లు పిలిచినంత పనిచేశారని చెప్పుకుంటున్నారు. నిర్వాహకులు ఈ విభాగాన్ని చాలా పెద్దమొత్తంలో కొందరు ప్రైవేటు క్యాటరర్లకు కట్టబెట్టారట. మన ప్రాంతంలోని పాలనా యంత్రాంగం సంక్రాంతికి కోడిపందాలను అడ్డుకునేందుకు ఎంత చేస్తే మాత్రం ఏం ప్రయోజనం. పొరుగున ఉన్న అన్ని ఆంధ్రా గ్రామాలూ సమరవేదికలతో నిండిపోతే ఎవరు మాత్రం ఏం చేయగలరు. ఎవరిని అడ్డుకోగలరు. అసలు అది సాధ్యపడేదేనా. అది ఆ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం. దీన్ని సాంప్రదాయంగా పరిగణిస్తారు. జూదమని ఎవరూ అనరు.

# మంత్రి పొంగులేటికి తప్పిన ప్రమాదం

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**



రాష్ట్ర రెవెన్యూశాఖ, గృహ నిర్మాణం,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి అతిపెద్ద రోడ్డు ప్రమాదం నుంచి ప్రాణాలతో బయట పడ్డారు. మంత్రి పొంగులేటి వరంగల్ జిల్లా ఇంచార్జ మంత్రిగా, అక్కడి పరిపాలన పరమైన సమీక్ష సమావేశం నిర్వహించి, తిరిగి ఖమ్మం ఆదివారం రాత్రి 8:40 నిమిషాల సమయంలో ప్రమాదం చోటు చేసుకుంది. వరంగల్ నుంచి మంత్రి కారు లో కాన్వాయ్ తో తన స్వగృహం కు ఖమ్మం తిరిగి వస్తుండగా,ఖమ్మం జిల్లా పాలేరు నియోజక వర్గం తిరుమలయ పాలెం,చింతపల్లి గ్రామాల రహదారిపై ఆయన ప్రయాణిస్తున్న కారు ముందు వైపు ఉన్న రెండు టైర్లు ఒక్కసారిగా పేలాయి.ఈ పేలుడు శబ్దానికి మంత్రి తో పాటు కారులో ఆయనతో ప్రయాణిస్తున్న భద్రాచలం తెల్లం వెంకట్రావు,బొర్రా రాజశేఖర్,తుళ్ళూరి బ్రహ్మయ్యలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో మంత్రికి పెను ప్రమాదం తప్పినట్లయ్యింది.మంత్రితో పాటు ఆయన అనుచర గుణాన్ని పోలీస్ ఎస్కార్ట్ వాహనంలో ఖమ్మంలోని మంత్రి స్వగృహం కు తరలించారు.

# బీజాపూర్ జిల్లాలో ఎదురుకాల్పులు

**చర్ల : జనవరి 12, : ప్రభాతవార్త**

చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా మద్దేడు బందెపరా గ్రామ అటవి ప్రాంతంలో ఆదివారం ఉదయం భద్రతా బలగాలకు మావోయిస్టుల మద్య ఎదురుకాల్పులు జరిగాయి.ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గరు మావోయిస్టులు చనిపొయారు.నేషనల్ ఏరియా పార్క్ కమిటీ సభ్యులు అటవి ప్రాంతంలో సంచరిస్తున్నారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.ఈ క్రమంలో భద్రతా బలగాలకు మావోలు తారసపడటంతో ఇరువురి మద్య ఎదురుకాల్పులు జరిగాయని బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు.ఎదురు కాల్పులు జరిగిన ప్రదేశంలో పెద్ద సంఖ్యలో నక్సలైట్లు ఉన్నారని ఇరువురి మద్య పెద్దఎత్తున కాల్పులు జరుగుతున్నాయని అటవి ప్రాంతం కావడంతో భద్రతా బలగాల నుండి సమాచారం ఆలస్యం అవుతుందని అన్నారు.ఎదురుకాల్పుల్లో డివిజన్ కమిటీ సభ్యుడు ఉన్నట్లు తెలుస్తుందని తెలిపారు.భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



కల్లూరు, జనవరి 12, ప్రభాతవార్త

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధి జన్మదిన వేడుకలు పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, నాయకులు యాసా శ్రీకాంత్, వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ దారా రంగ, పెద్దబోయిన శ్రీను, కుంచాల గురవయ్య, దారావత్ మోహన్ నాయక్, గుగులోత్ ప్రసాద్, రాజబోయిన శ్రీను, తోట సుబ్బారావు, బైర్ల కాంతారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, బొల్లెపోగు రవి, లక్ష్మారెడ్డి, అయూబ్, చందు నాయక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారులను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల, మట్టా



కల్లూరు, జనవరి 12, ప్రభాతవార్త

పట్టణ పరిధిలోని డిఎన్‌పి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి మనుమడు తన్విక్ రాఘవరెడ్డి పుట్టిన రోజు వేడుకలో, మనుమరాలు తారారెడ్డి అన్నప్రాశన వేడుకలో రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగు సత్యంబాబు, యువజన సంఘం అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం జరిగిన కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి



సత్యనారాయణరెడ్డి మనుమడు తన్విక్ రాఘవరెడ్డి పుట్టిన రోజు వేడుకలో, మనుమరాలు తారారెడ్డి అన్నప్రాశన వేడుకలో మండల కాంగ్రెస్ పార్టీ నేతలు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు, మట్టా రామకృష్ణ, తండు రాములు, కిష్టంశెట్టి ఏడుకొండలు, జిల్లేళ్ళ భాస్కరరెడ్డి, బోబోలు రమేష్, బోబోలు కృష్ణయ్య, పెద్దబోయిన వెంకటేశ్వరరావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, జక్క కృష్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు

కామేపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:

అర్హులైన వారికి ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులను అందజేయనుందని మండల స్పెషల్ ఆఫీసర్ ఎంపి మధుసూదన్, తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్ అన్నారు.ఆయా పథకాల అమలు, లబ్దిదారుల ఎంపికపై కామేపల్లి రైతు వేదికలో పంచాయితీ స్పెషలాఫీసర్లు, కార్యదర్శులతో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 26వ,తేది నుంచి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా వంటి 4పథకాలను ప్రభుత్వం అమలు చేయనుందని తెలిపారు. 20రోజులు ఉపాధి హామీ పని చేసి భూమి లేని కుటుంబాలకు ఆత్మీయ భరోసా వర్తించనుందన్నారు. గ్రామ సభల ద్వారా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. పథకాల పర్యవేక్షణకు పంచాయితీ స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శులకు వారు మార్గనిర్దేశం చేశారు.


### శ్రీనివాసరావును పరామర్శించిన నాయకులు



తల్లాడ, జనవరి 12, ప్రభాతవార్త

ఎన్‌జివో సంస్థ నిర్వాహకుడు అయిన యూట్యూబ్ ఛానెల్ నిర్వాహకుడు ఇన్నేపల్లి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొంది ఇంటికి రాగా మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు పరామర్శించారు. అంతకు ముందు ఆసుపత్రికి వెళ్ళి వైద్యులతో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శ్రీను యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గొడ్ల బాబూరావు, శ్రీను, తుమ్మలపల్లి అనంతరామయ్య, వగిడిపల్లి లాజరు తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తును నమ్ముకున్న వారికి అన్ని కోరికలు నెరవేరుతాయి



కల్లూరు, జనవరి 12, ప్రభాతవార్త

క్రీస్తు ప్రభువును నమ్ముకున్న వారికి అన్ని కోరికలు నెరవేరుతాయని ఖమ్మం బిషప్ సగిలి ప్రకాష్ అన్నారు. కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండిలో ఆదివారం మూడవ లూర్దు మాత గ్రోటో ప్రతిష్ఠ మహోత్సవ మూడు రోజులు పాటు జరిగే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేవుని విశ్వాసములో బలపడినట్లయితే ఆర్థికంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి పొందుతారని అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పీఠాధిపతులు సగిలి ప్రకాష్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మత గురువులు జోజిబాబు, విజయ్‌కుమార్, రాజేష్, సురేష్, కన్యస్త్రీలు, ఉపదేశకులు, యువతీ యువకులు, సంఘ పెద్దలు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నయ్యకు ఘన నివాళులు


కల్లూరు, జనవరి 12, ప్రభాతవార్త



మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన వాసినేని కన్నయ్య అనారోగ్యంతో మృతిచెందగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ హాజరై కన్నయ్య పార్థీవదేహానికి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, యూత్ అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు, బైర్ల కాంతారావు, సీనియర్ నాయకులు పెద్ద బోయిన నరసింహారావు, బందెల రాధాకృష్ణమూర్తి, జక్కు కృష్ణయ్య, వైఎస్. శ్రీను, పెద్దబోయిన శ్రీనివాసరావు, మాడిశెట్టి శ్రీనివాసరావు, తండ్రు రాములు, పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఢిల్లీ పరేడ్‌కు అజ్మీర రాందాస్ నాయక్‌కు ఆహ్వానం

కామేపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:



దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈ నెల 26న జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు పీఎం మత్స్య సంపద పథకం లబ్ది దారుడు, కామేపల్లి పెద్దచెరువు మత్స్య శాఖ సొసైటీ సభ్యుడు అజ్మీర రాందాస్ నాయక్‌కు ఆహ్వానం అందింది. రాష్ట్ర వ్యాప్తంగా పలువురిని ఎంపిక చేయగా ఆ జాబితాలో ఖమ్మం జిల్లా కామేపల్లికి చెందిన రాందాస్ నాయక్‌కు అరుదైన స్థానం దక్కింది. దీంతో ఆయన ఢిల్లీలో జరిగే పరేడ్‌లో పాల్గొననున్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..





ఇల్లందు, జనవరి 12, ప్రభాత వార్త:

మండలంలోని జందాల వాగు సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఇల్లందు మండలం, లచ్చగూడెం గ్రామానికి చెందిన యువకుడు ఎట్టి నరేష్ ఇల్లందు వైపు వెళ్తున్నాడు. జందాల వాగు సమీపంలో డీసీఎం వ్యాన్, నరేష్ నడుపుతున్న ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో నరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, నాలుగు, మూడు సంవత్సరాల ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గూడ్స్ రైలు ఢీకొనగా 11 గేదెల మృతి



కారేపల్లి జనవరి 12 ప్రభాతవార్త

డోర్నకల్ కొత్తగూడెం రైలు మార్గంలో కారేపల్లి రైల్వే స్టేషన్ స్టేషన్ సమీపంలో ఆదివారం గూడ్స్ రైలు ఢీకొనగా 11 గేదెలు మృతి చెందాయి. డోర్నకల్ నుండి కొత్తగూడెం వెళ్ళు గూడ్స్ రైలు ఉదయం బుగ్గ వాగు సమీపంలో మాదారం రైల్వే ట్రాక్ దగ్గరలో ట్రాక్ పై గేదెలను గూడ్స్ రైలు ఢీ కొట్టింది. ఈ ఘటనలో 8 లక్షలు విలువ చేసే గేదెలు మృతి చెందాయి. దీంతో రైల్వే ట్రాక్ పై గూడ్స్ రైలు నిలిచిపోవడంతో సుమారు రెండు గంటలకు పైగా తీవ్ర అంతరాయం ఏర్పడింది. గూడ్స్ రైలు భోగిల మధ్యలో గేదె మృత కళేబరాలు ఉండటంతో రైలు వెళ్ళటం కూడా ఇబ్బందిగా మారింది. రైల్వే అధికారులు కళేబరాలను ప్రక్కకు తొలగించిన తర్వాత గూడ్స్ రైలు వెళ్ళింది. ఈ ట్రాక్ సమీపంలో బుగ్గ వాగు ఉండటంతో తరచుగా నీరు తాగేందుకు పశువులు వస్తున్న క్రమంలో ఇటీవల కాలంలో పశువులు మృతి చెందడం జరుగుతుంది.

## కోడి పందాల స్థావరంపై పోలీస్ దాడులు

ములకలపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:

మండలంలో అక్రమంగా కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరంపై పోలీస్‌లు ఆదివారం మెరుపు దాడులు నిర్వహించారు. మండల పరిధిలోని గుండాలపాడు గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్‌ఐ కిన్నెర రాజశేఖర్ తన సిబ్బందితో దాడులు నిర్వహించగా పారిపోతున్నవారిని వెంబడించి 8 వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 4 కోడిపుంజులు, రెండు సెల్‌ఫోన్‌లు, రెండు మోటర్ సైకిల్స్‌ను, రూ.2వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో పిసి తిరుపతి, ధర్మ, ప్రసాద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మండల బిజెపి అధ్యక్షులుగా రామారావు

కామేపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ కామేపల్లి మండల అధ్యక్షులుగా జర్పల రామారావు నియమితులయ్యారు. ఆయనను మండల బీజేపీ అధ్యక్షులుగా తిరిగి నియమిస్తూ ఆ పార్టీ జిల్లా ఎన్నికల అధికారి గుండగాని భరత్‌గౌడ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఆ పార్టీ సీనియర్ నాయకులు పోలూరి రామచంద్రయ్యను నియమించారు. ఇప్పటి వరకు మండల అధ్యక్షులుగా పనిచేస్తున్న రామారావు పనితీరు నచ్చడంతో ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం 2వసారి పార్టీ మండల అధ్యక్ష బాధ్యతలు అప్పజెప్పింది. ఈ సందర్భంగా రామారావు, రామచంద్రయ్యలు బీజేపీ పార్టీని నెంబర్‌వన్ శక్తిగా నిలుపుతామని తెలిపారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు.




## భౌతిక దాడులతో గులాబీ సైనికులను భయపెట్టలేరు

**-దొడ్డి తాతారావు**

*చర్ల, ప్రభాతవార్త :*



బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా సమస్యలు పక్కనబెట్టి ప్రజ వెతిరేక కార్యక్రమలు చేస్తూందని, ప్రజలకు ఇళ్లు కట్టించకుండా హైడ్రా పేరు చెప్పి పేదల ఇళ్లు కూల్చడం లగచర్ల రైతుల భూములను లాకోవడం రైతులకు రూ.15 వేలు రైతు భరోసా విద్యార్థులపై కేసులు అటో డ్రైవర్లుకు 12 వేలు అనే సమస్య ప్రశ్నిస్తున్నారని కెటిఆర్ పై అక్రమ కేసు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలపై దాడులు చేసి ప్రజల దృష్టిని పక్క దారి పట్టించుటకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక కేసులు దౌర్జన్యాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్ని కేసులు పెట్టిన,ఎన్ని దౌర్జన్యాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బయపడరు 6 గ్యారంటీలు అమలు చేసే వరకు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

*బూర్గంపహాడ్, జనవరి 12,ప్రభాతవార్త:*



యువజన దినోత్సవం వివేకానంద 162వ జయంతి వేడుకలు మొరంపల్లి బంజర గ్రామం లో నెహ్రూ యువకేంద్ర సంఘటన్ ఖమ్మం వారి సహాకారంతో భద్రాద్రి యువసేన వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా మొక్కలు నాటారు . విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించి పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు ప్రతీ ఒక్కరికి పెన్నులు అందజేశారు. రిటైర్డ్ హెడ్ మాస్టర్ కొండ్రు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని వివేకానంద గొప్పతనాన్ని యువకులకు తెలియజేశారు. ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు భూక్యా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వివేకానంద భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి వివేకానంద అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నెహ్రుయువ కేంద్ర సంఘటన్ బూర్గం పహాడ్ మాజీ వాలంటీర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బానోత్ వెంకటేశ్వర్లు, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు బీరకా సాయి శ్రీను,స్థానిక వ్యాపార వేత్త సింగం సర్ప రెడ్డి అలాగే స్థానిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు.

*భద్రాచలం అర్బన్ ప్రభాతవార్త:*



స్వామి వివేకానంద జయంతి వేడుకలు భద్రాచలం గ్రంథాలయంలో ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. గ్రంథ పాలకుడు జానీ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సంఘ సేవకులు బిర్రు సుధాకర్ హాజరై స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద సమాజానికి చేసిన సేవలు కొనియాడారు. “శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీ బానిస అవుతుంది“ అని వివేకానంద చెప్పిన సూక్తులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ జానీ, ప్రకాష్, కార్తికేయ, పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం శోభాయమానంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది మధుసూదన్ ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## వివేకానందుని జీవితం ఆదర్శప్రాయం

*చర్ల, జనవరి 12, ప్రభాతవార్త :*




భారతదేశ ఔన్నత్యాన్ని దశ దిశల చాటిచెప్పిన స్వామి వివేకానంద ప్రతి ఒక్క భారతీయునికి ఆదర్శప్రాయుడని గౌతమి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల కొండలరావు అన్నారు. శనివారం వివేకానంద జయంతి సందర్భంగా వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యార్థి నిలయంలోని వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొప్పతత్వవేత్తలు, ఆధ్యాత్మిక నాయకులలో ఒకరైన వివేకానందుని స్మరించుకోవడం ఆనందదాయకం అన్నారు. రామకృష్ణ పరమహంస శిష్యునిగా వేదాంత యోగతత్వ శాస్త్రములతో సమాజంపై అత్యంత ప్రభావం కలిగిన ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక నాయకుడు వివేకానందుడు అని పేర్కొన్నారు. దేశాన్ని జాగృతం చేయడమే కాకుండా అమెరికా ఇంగ్లాండ్ లలో యోగ వేద శాస్త్రములను తన ఉపన్యాసములు, వాదనల ద్వారా పరిచయం చేసి భారతదేశ గొప్పతనాన్ని విదేశాలలో చాటిన మహనీయులన్నారు. ఆయన వాగ్దాటికి మంత్రముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మానందం పట్టిన విషయాన్ని గుర్తు చేశారు.39 సంవత్సరాల వయసులోనే వివేకానందుడు పరమపదించటం బాధాకరమన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా జనవరి 12వ తేదీన జాతీయ యువజన దినోత్సవం జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా వాణి విద్యానికేతన్ లో ఏడవ తరగతి చదువుతున్న ఆకుల లిఖిల స్వామీ వివేకానందునిపై చేసిన ప్రసంగం ఆకట్టుకున్నది. కార్యక్రమంలో వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు, నిలయ కమిటీ సభ్యులు మల్లాది సుబ్రమణ్యం, జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రాంలక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్ కుమార్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, భద్రాద్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, సాగర్, శ్రీనివాస్, విద్యార్దులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్‌కు చెందిన మారెళ్ల వెంకట అనిల్‌కుమార్,సమిత దంపతులు రూ.లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## ఘనంగా బండారి తులసి స్మారక సంక్రాంతి ముగ్గుల పోటీలు

**మహిళలు అన్నీ రంగాలలో మరింత అభివృద్ధి చెందాలి**

**డాక్టర్ దుర్గ భవాని**

*భద్రాచలం కల్చరర్ ప్రభాతవార్త:*



మహిళలు అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందాలని డాక్టర్ దుర్గ భవాని, డాక్టర్ పి అనూష, డాక్టర్ ఎం సింధుజ అన్నారు. బండారు తులసి స్మారక సంక్రాంతి ముగ్గుల పోటీలు భద్రాచలం స్థానిక నాలుగో వార్డులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానోత్సవ సభలో వారు మాట్లాడుతూ దేశంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించినప్పుడే దేశము అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రపంచంలోనే తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ఎంతో విలువందని పేరు ఉందని అన్నారు. ముగ్గుల పోటీల సందర్భంగా మహిళలు అందరూ ఎంతో ఉత్సాహంగా ఆనందోత్సవముతో పోటీపడి ముగ్గులు వేశారని కార్యక్రమంలో పాల్గొని ముగ్గులు వేసిన వారికి విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్ లేడీ ఎం సీతారత్నం, లైన్స్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ రామలింగేశ్వర రావు, ముగ్గుల పోటీలకు జడ్జిలుగా కే లక్ష్మి, అపర్ణ, పి సునీత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బండారు శరత్ బాబు, గడ్డం స్వామి, ఐద్వా నాయకులు డి లక్ష్మీ, ఎన్ లీలావతి, జి నాగలక్ష్మి వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు బండారు సరస్వతి జీ పద్మావతి సిహెచ్ విశాలాక్షి సిహెచ్ మంజుల, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మొదటి బహుమతి డి అక్షయ రెండవ బహుమతి కే దుర్గా మూడవ బహుమతి పి తేజస్విని గెలుచుకున్నారు. పోటీల్లో పాల్గొని ముగ్గులు వేసిన పదిమందికి కన్సోలేషన్ బహుమతులు పోటీలో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ డి ఫిరోజ్, జీనుగు నాగేందర్ రావు, రవి, రషీద్, పీవీ వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జిరగింది. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్,కో.కన్వీనర్లు కణితి రాము డు, ఎం.డీ.జానీపాషాలు మాట్లాడుతూ .. ప్రజా పాలన పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలన లోపాలను ప్రశ్నిస్తే కేసులు పెడుతూ,సమాధానాలు చెప్పలేక భౌతిక దాడులు చేస్తూ భయపెట్టి ,బెదిరించి అణచి వేయడానికి ప్రయత్నిస్తోందని,తెలంగాణా సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కేటీఆర్ తెలంగాణా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఐటీ రంగాన్ని ప్రపంచ స్థాయిలో నిలిపినందుకు ఈ ఫార్ములా రేసింగ్ లాంటి పోటీలను అంతర్ జాతీయ స్థాయిలో హైదరాబాదు లో నిర్వహించి మన హైదర్స్ అక్రమ కేసులు,అరెస్టులు ప్రజలకు మోసపురితమైన హామీలు ఇచ్చి అవి అమలు చేయలేని మిమ్మలను ప్రజల పక్షాన ప్రశ్నించిందుకు అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అని, ఎసీబీ లాంటి స్వతంత్రంగా పని చేయవలసి సంస్థలను తమస్వార్థం కొరకు వాడుకునే విధంగా ఆ సంస్థల పై ఒత్తిడి తెచ్చి ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను బెదిరించి తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలని చేస్తున్న కాంగ్రెస్ పాలకుల కుయుక్తులను ప్రజలు గమనిస్తున్నారని,కాంగ్రెస్ పాలనకు చరమ గీతం పాడతారని, ఎన్ని కేసులు పెట్టినా ఎన్నికల హామీలను అమలు చేసేదాకా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీనియర్ నాయకులు దుమ్ముగూడెం డీసీసీబీ డైరెక్టలు, బొల్లి వెంకట్రావు, కాల్వ పూర్ణయ్య, మాజీ సర్పంచులు సరియం సీతారాం, భూక్యా చందు, మాజీ ఎంపీటీసీ మడకం రామారావు, పార్టీ మాజీ మండల కార్యదర్శి కణితి లక్ష్మణ్, పార్టీ నాయకులు దామెర్ల శ్రీనివాసరావు, మడకం భూపతి, జిలకర గంగరాజు, తదితరులున్నారు.

# సింగరేణిలో ప్రశాంతంగా అంతర్గత అభ్యర్థులకు రాత పరీక్ష

## - పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు





కొత్తగూడెం, జనవరి 12 - ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ (ఈ1 గ్రేడ్), జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ (సివిల్– ఈ1గ్రేడ్) పోస్టులను అంతర్గత అభ్యర్ధులతో భర్తీ చేయుటకు ఆదివారము సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్( ఈ1 గ్రేడ్) 6 ఖాళీలకు గాను అర్హులయిన 93 మంది అభ్యర్ధులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 79 మంది అభ్యర్థులు హాజరయ్యారు. జూనియర్ టెక్నికల్ ఆఫీసర్(సివిల్– ఈ1(గ్రేడ్) 11 ఖాళీలకు గాను అర్హులయిన ముగ్గురు అభ్యర్ధులకు హాల్ టికెట్లు జారీ చేయగా, ముగ్గురు అభ్యర్ధులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జీఎం(పర్సనల్) వెల్ఫేర్ ఆర్సి కె.శ్రీనివాస రావు, జీఎం (ఈ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావులు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్‌పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జీఎం(పర్సనల్) వెల్ఫేర్ ఆర్సి కె.శ్రీనివాస రావు, జీఎం విజిలెన్స్ (ఈ ఎం) కే.ప్రసాదరావు, డిజిఎం(పర్సనల్) పి.వేణుగోపాలరావు, విజిలెన్స్ ఆఫీసర్ షాకీర్ మొహినుద్దీన్, పర్సనల్ మేనేజర్ కే.ప్రకాశ రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యం.డి. జాకీర్ హుస్సేన్, సీనియర్ పిఒ హాషిం పాషా, మహిళా డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఝాన్సీరాణి, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివద్ధికి మంత్రి పొంగులేటి కృషి

## - జీవోనంబర్ 76 అమలుచేసి అందరికీ పట్టాలు
## - పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
## - విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ రాష్ట నాయకుడు కోనేరు



లక్ష్మీదేవిపల్లి, జనవరి 12 - ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని, శక్తివంచన లేకుండా పాటుపడుతున్నారని, రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని నంబర్‌వన్ స్థానంలో నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీనగర్‌కాలనీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో76 జీవో తిరిగి అమలుచేసి అందరికీ పట్టాలు ఇవ్వనున్నామని, పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్నారని త్వరలో 76వ జీవో ద్వారా పెండింగ్లో ఉన్నటువంటి అందరికీ ఇంటి పట్టాలను అందించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని చెప్పారు. నియోజకవర్గంలో 1982 సంవత్సరంలో పట్టాలు పొందిన వారికి సైతం అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, 727, 999, 444, 817 సర్వే నెంబర్ల భూముల్లో నివాసం ఉంటున్న పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలకు చెందిన వేలాదిమంది ప్రజలు గృహ నిర్మాణాలకు రిజిస్ట్రేషన్లకు అనుమతులు లేక అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ఈ విషయం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో సమస్య పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో మంత్రి చర్చించినట్లు తెలిపారు. 76 జీవో ని తిరిగి అమల్లోకి తీసుకువచ్చి పెండింగ్లో ఉన్నటువంటి అనేకమందికి పట్టాలు ఇప్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఎయిర్పోర్టు ఏర్పాటుకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారం ఉందని, ఈనెల 20వ తారీఖున కేంద్ర ఏర్పోర్ట్ అథారిటీ సిబ్బంది సర్వేకు జిల్లాకు రానున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈ నెలాఖరికి రైతు బీమా కింద ఎకరానికి 12,000 అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి హామీ హామీ ఇచ్చినట్లు తెలిపారు.. త్వరలో ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. టిఆర్ఎస్ హాయం లో రాష్ట్రాన్ని అప్పుల పాలు అయిందని అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి ఆడంబరాలకు పోకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేద ప్రజల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఫ్రీ బస్, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో అర్జున్‌రావు, జోగు రమాదేవి, కొల్లు పద్మ, రావి రాంబాబు, కృష్ణార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మరో అశోకుడు విశ్వామిత్ర చౌహాన్



కొత్తగూడెం, జనవరి 12 - ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకై చిన్న వయసు నుండి గత రెండు సవంత్సరాలుగా క్రమం తప్పకుండా మొక్కలు నాటుతూ ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిస్తున్న ఐదున్నర సవంత్సరాల వయసు కలిగిన యూకేజీ చదువుతున్న చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ అభినందనీయుడని చిన్నారితో కలిసి కొత్తగూడెం బస్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటిన ఆర్టీసీ డీపో మేనేజర్ దేవందర్ గౌడ్ అన్నారు. చిన్నారిని ఆదర్శంగా తీసుకోని ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. చిన్నతనంలో చిన్నారికి మొక్కల పట్ల ఉన్న మక్కువ ఇంత చిన్న వయసులో మొక్కలు నాటే విధానం పర్యావరణాన్ని పరిరక్షించాలన్న తపన తనకు ఆశ్చర్యానికి గురి చేసిందని అన్నారు. చిన్నారి భవిష్యత్తులో చెట్లు నాటించిన మరో అశోకుడు అవుతారని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి నీటి వనరులను సమృద్ధిగా పెంచాలని వాతావరణ సమతూల్యతను కాపాడాలని అన్నారు. మొక్కలు నాటిన కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థ 12వ వార్షికోత్సవం



పాల్వంచ టౌన్, జనవరి 12 - ప్రభాతవార్త: పాల్వంచ పట్టణం ఒడ్డుగూడెంలో ఉన్న స్టార్ స్వచ్ఛంద సంస్థ 12వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 12 ఏళ్ల క్రితం ఏర్పడిన స్వచ్ఛంద సంస్థ పలు ప్రజా కార్యక్రమాలు నిర్వహిస్తూ పట్టణంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సంస్థ నిర్వాహకులు ఎస్కే చాంద్ పాషాను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నామా బుచ్చయ్య, బీవీ రావు, మున్సిపల్ కమిషనర్ సుజాత, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దస్తగిరి తొ ది తొ ం ం ల ం పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# పదవి విరమణ సమయం పెంచొద్దు
## నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన పెంచాలి
## టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు



అల్లపల్లి జనవరి 12 ప్రభాతవార్త తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు పదవి విరమణ వయసు పెంచే వయసు వెనక్కి తీసుకోవాలని నిరుద్యోగులకు ఉద్యోగ భృతి కల్పించాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో పనిచేస్తున్న ఉద్యోగులకు సరైన సమయానికి పదవి విరమణ ఇవ్వాలని ఉద్యోగుల పదవి విరమణ వయసు ఎక్కువ పెంచడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అదే కాకుండా తెలంగాణలో నిరుద్యోగులు వేల మంది ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని ఉద్యోగులకు పదవి విరమణ కోసం సమయం తగ్గించాలని ప్రభుత్వం తక్షణ మే వెనక్కి తీసుకోవాలని నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పించాలని నిరుద్యోగులకు ఉద్యోగులకు ఎక్కువ సమయం పెంచడం వలన గొడ్డలిపెట్టుగా మారిందని గత ప్రభుత్వం తప్పిదనాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించడం అనైతిక చర్య అని అన్నారు .ప్రస్తుత జీవన పరిణామ రేటు పరిశీలిస్తే ప్రస్తుతం ఉన్న 61 సంవత్సరాల పదవి విరమణ వయసు సరిపోతుందని కేవలం పదవి విరమణ బెనిఫిట్స్ గ్రా ట్యూటీ కమ్యూనికేషన్ లీవ్ ఎన్కష్మెంట్ జిపిఎఫ్ డబ్బులు చెల్లించలేక ఈ నిర్ణయం తీసుకునే ఆలోచన చేయడం విచారకరమని వెంటనే అంటే నిర్ణయాన్ని మానుకోవాలని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వారన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన మార్చి 2024 నుండి రిటైర్ అయిన ఏ ఉద్యోగికి ఉపాధ్యాయునికి ఎలాంటి పదవి విరమణ చెల్లింపులు చేయకపోవడం దురదృష్టకరమని అది వారి మనోధైర్యాన్ని దెబ్బతీస్తుందని అనేక ఆరోగ్య సమస్యలు తెస్తుందని వారన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పదవి విరమణ పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని నిరుద్యోగులకు చేయూతనివ్వాలని వారన్నారు

# ఘనంగా వివేకానంద జయంతి



లక్ష్మీదేవిపల్లి, జనవరి 12 - ప్రభాతవార్త: స్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి లగడపాటి రమేష్ చంద్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గణేష్ టెంపుల్ వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి సింగరేణి లైజన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఇనుప కండరాలు ఉక్కునరాలు గల యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని, అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన సర్వమత సమ్మేళనంలో భారతదేశ ప్రతినిధిగా హాజరై తన ప్రసంగంలో భారతదేశం యొక్క కీర్తి ప్రతిష్టను ఇనుమడింపజేసే విధంగా మాట్లాడారన్నారు. భారతదేశంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి పేదవారికి సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో రామకృష్ణ మిషన్ ను స్థాపించి ఎందరో అభాగ్యులను అక్కున చేర్చుకున్నారని మానవసేవే మాధవ సేవగా తన జీవితాన్ని కొనసాగించారన్నారు. ఈ కార్యక్రమంలో స్కాట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ ప్రతినిధులు లోగాని శ్రీనివాస్, ఖాసిం, జ్యోతి రాణి, డాక్టర్ నూరి, చుంచు అంజమ్మ, ప్రముఖులు పిల్లి రాజేశ్వరరావు, గుమలాపురం సత్యనారాయణ, చిట్టి మల్ల చంద్రశేఖర చారి పాల్గొన్నారు

# ఇందిరాగాంధీ వారసత్వం పుణికిపుచ్చుకున్న మహిళానేత ప్రియాంక



పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త: దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబం, దేశ మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల వారసత్వం పుణికిపుచ్చుకున్న మహిళానేత ప్రియాంక గాంధీ అని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, యూపీఏ మాజీ చైర్మన్, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ కుమార్తె, అఖిల భారత కాంగ్రెస్ నేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోదరి, కేరళ రాష్ట్రం వాయనాడ్ నుండి ఇటీవల పార్లమెంట్ సభ్యురాలిగా ఎన్నికైన ప్రియాంక గాంధీ రాబర్ట్ వధేరా జన్మదినం సందర్భంగా పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్ నాయకత్వంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాల్వంచలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... సోనియా, రాహుల్ ల బాటలో మరో జన నేతగా ప్రియాంక గాంధీ పార్లమెంట్ సభ్యురాలు అయిందని, కాంగ్రెస్ కార్యకర్తలు, దేశ ప్రజలు ఆమెను ఆదరించాలనీ, సంపూర్ణ మద్దతు తెలపాలని కొత్వాల అన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు చింతా నాగరాజు, కాపా శ్రీనివాసరావు, ఉండేటి శాంతివర్ధన్, భాషాబోయిన అశోక్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, చాంద్ పాషా, వాసుమల్ల సుందర్ రావు, షఫి, జాలే కరుణాకర్ రెడ్డి, సందు ప్రభాకర్, బండి నాగరాజు, బొశెట్టి సాంబయ్య, బాదర ఉపేందర్, జర్పుల లింగయ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి కృషి తోనే విజయం తధ్యం...

## - ఫైనల్ లో విజేతగా నిలిచిన ఎస్.సి.సి.ఎల్ జట్టు



కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త: క్రికెట్ జట్టు లో 11మంది సమిష్టిగా ఆడినప్పుడే అవతలి జట్టును ఓడించి విజయం సాధిస్తామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హైకోర్టు న్యాయవాది యెర్రా కామేష్ అన్నారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో గెట్ టు గెదర్ లెజెండ్స్ క్రికెట్ టోర్నమెంట్లో ఆదివారం సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్లు జరిగాయి. లీగ్ కం నాకౌట్ క్రికెట్ మ్యాచ్లు మూడు రోజుల పాటు ఉత్కంఠభరితంగా సాగాయి. ఆదివారం జరిగిన సెమి ఫైనల్ మ్యాచుల్లో విజేతలుగా నిలిచిన ఓజీ జట్టు, ఎస్.సి.సీ.ఎల్ జట్టు ఫైనల్ లో తలపడ్డాయి. ఫైనల్ లో గెలుపొందిన ఎస్.సి.సి.ఎల్ జట్టుకు ముఖ్యఅతిథిగా హాజరైన యెర్రా కామేష్ ట్రోఫిని అందజేశారు. టాస్ గెలిచిన ఎస్.సి.సీ.ఎల్ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 10 ఓవర్లలో ఎస్.సి.సీ.ఎల్ జట్టు 74 పరుగులు చేసి అయిదు వికెట్లు కోల్పోయింది. 75 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఓజీ లెవన్ జట్టు త్వరత్వరగా వికెట్లు కోల్పోయింది. ఒక దశలో ఓటమి అంచుల్లోకి వెళ్లిన సమయంలో హరి, సురేష్ నాలుగో వికెట్ కు బలమైన భాగస్వామ్యం నెలకొల్పి గెలుపుపై నమ్మకాన్ని నిలిపే క్రమంలో 6వ ఓవర్ వేసిన ఉమేష్ వెంటవెంటనే రెండు వికెట్లు తీయగానే ఓజీ లెవన్ జట్టు పీకల్లోతు కష్టాల్లో పడ్డారు. ఎట్టకేలకు ఫైనల్ మ్యాచ్ లో ఎస్.సి.సీ.ఎల్ జట్టు విజయదుందుభి మోగించింది. రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ లెజెండ్ క్రికెట్ టోర్నమెంట్ లో 40 సంవత్సరాలు పైబడిన క్రీడాకారులతో నిర్వహించిన ఈ మెగా టోర్నమెంట్ లో స్థానికంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో రాణించిన ఒకప్పటి క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సెమీ ఫైనల్ మ్యాచ్ లో యంగ్ స్టార్ లెవెన్, ఎస్.సి.సి.ఎల్ ఉత్కంఠ మధ్య జరగగా చివరి బంతికి ఎస్.సి.సి.ఎల్ గెలుపొందారు. ఈ మ్యాచ్ లకు ఎంపైర్లుగా లింగేష్, జహేద్లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవర్ల రాజేష్, లింగేష్, పుష్పరాజ్, దుశాంత్, రాజారమేష్, అనిల్, రఫీ తదితరులు పాల్గొన్నారు.





**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## ఘనంగా అయోధ్య బాలరామ మందిర ప్రథమ వార్షికోత్సవం



ములకలపల్లి, జనవరి 12 ప్రభాతవార్త: అయోధ్య బాలరామ మందిర ప్రాణ ప్రతిష్ఠ జరిగి ఏడాది కావస్తున్న నేపథ్యంలో మండల కేంద్రం ములకలపల్లిలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా భోగి, సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. పలువురు మహిళలు ఆసక్తిగా ముగ్గుల పోటీల్లో పాల్గొని ఆకర్షణీయమైన ముగ్గులను వేశారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి గొర్ల ఇందుమతి, ద్వితీయ బహుమతి జి సాయి శ్రీ, తృతీయ బహుమతిని పి కీర్తి గెలుచుకోగా విజేతలకు పుల్లూరి జయశ్రీ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్చక పురోహితులు ఒరుగంటి సురేష్, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి గంగాధర సీత, మండల అధ్యక్షులు కారంపూడి సత్యనారాయణ, రాజు, మండల కార్యదర్శి కీసరి భద్రం, హనుమాన్ చాలీసా కమిటీ సభ్యుల బృందం, ఆలయ కమిటీ చైర్మన్ శనగపాటి రవి, జిల్లా సామాజిక కార్యకర్త గొర్ల రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా సీపీఐ నూతన కమిటీ ఎన్నిక



పాల్వంచ టౌన్, జనవరి 12 - ప్రభాతవార్త: పాల్వంచ మండలం జగన్నాథపురం సిపిఐ గ్రామ శాఖ మహాసభ ధర్మాసోత్ రామ్ దాస్ అధ్యక్షతన జరిగినది సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి మీసాలశెట్టి పూర్ణచంద్రరావు సిపిఐ మండల నాయకులు నిమ్మల రాంబాబు పాల్గొని మాట్లాడి నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. శాఖ కార్యదర్శిగా లావుడియా చందూలాల్, శాఖ సహాయ కార్యదర్శిగా బాదావత్ కన్నా, తొమ్మిది మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ... ఇప్పుడు ఎన్నికైన నూతన కమిటీ ప్రజలతో మమేకమై గ్రామాల్లో ఉన్న దీర్ఘకాలిక సమస్యలపై అవగాహన చేసుకుని ప్రజా ఉద్యమాలు నిర్మించి చేసి ప్రజల సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని పార్టీని బలోపేతం చేసి రాబోయే పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాలోత్ సక్రు, బానోత్ మిట్టు, జెగ్య, బాదావత్ శ్రీను, మంగీలాల్, జ్యోతి, అచ్చి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



కొత్తగూడెం, జనవరి 12 - ప్రభాతవార్త: రామవరం ఆరవ వార్డు ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ గ్రౌండ్ లో ఆదివారం ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కిరణ్ మెగా ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి s మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, ఎస్ ఆర్ కె టి స్కూల్ మేదర్ బస్తి డైరెక్టర్ అతిరామ్ 27వ వార్డు కౌన్సిలర్ ప్రసాద్ బాబు, సతీమణి భారతి తెలంగాణ ఉద్యమకారుడు రాజశేఖర్ పాల్గొన్నారు. కిరణ్ ఈవెంట్ ఆధ్వర్యంలో ఎంటర్టైన్మెంట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. సింగర్స్ సౌజన్య, శేఖర్ మధురమైన గానాలతో అందరినీ ఆకట్టుకున్నారు. యాంకర్ గా శిల్ప ముగ్గుల పోటీలకు వచ్చిన గ్రామస్తులని ఉత్తేజపరచుతూ ప్రోగ్రామ్ విజయవంత చేసే దిశగా వారు యాంకరింగ్ పలువురిని ఆకట్టుకున్నది. జూనియర్ ఎన్టీఆర్ రామ్ చరణ్ బాబాయి బాల కృష్ణ డూప్ ఆర్టిస్టులుగా ఉస్మాన్ సురేష్ లు పలువురిని ఆకట్టుకున్నారు. జడ్జిలుగా 27వ వార్డు కౌన్సిలర్ ప్రసాద్ బాబు సతీమణి స్టాఫ్ నర్స్ భారతి, ఉద్యమకారుడు రాజశేఖర్ వ్యవహరించి నారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సలేషన్ బహుమ తులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, రత్నకుమార్లు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం....



పాల్వంచ టౌన్, జనవరి 12 - ప్రభాతవార్త: పాండురంగాపురం గ్రామంలోని జెడ్ పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ వైద్యులు గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి ప్రారంభించారు. 2012 -2013 బ్యాచ్ విద్యార్థులు 12ఏళ్లు పూర్తి కావడంతో కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు. హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల్లో స్థిరపడిన 50 మంది పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం దివంగతులైన గణిత ఉపాధ్యాయులు ప్రభాకరరావు నివాళులు అర్పించారు. అనంతరం అప్పటి పాఠశాల హెచ్ఎం సరస్వతి, వీరభద్రం, నాయుడులు, రాంబాబు, నాగరాజు, వనజారాణి, మధువాణి, ఉపాధ్యాయులను ఘనంగా శాలువ పూలమాలలతో సత్కరించారు.

### ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

కొత్తగూడెం లీగల్, - ప్రభాతవార్త: బార్ అసోసియేషన్ కొత్తగూడెం ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారా యణ మాట్లాడు తూ... స్వామి వివేకానంద జీవితం, తత్వాలు, సందేశాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తాయని, ఆయన చెప్పిన "యువత దేశాన్ని నిర్మించగల శక్తి" అనే మాటలు మనందరికి శాశ్వత స్ఫూర్తిని అందించాయి అన్నారు, ఈ కార్యక్రమంలో బార్ కార్యవర్గ సభ్యులు తోట మల్లేశ్వరరావు సాదిక్ పాషా, నల్లమల ప్రతిభ ఎస్ ప్రవీణ్ కుమార్ దూదిపాల రవికుమార్, రాంప్రసాదరావు, బిజిలీ మనోహర్రావు, పాతూరి పాండురంగ విఠల్, లీ దేవేందర్, కృష్ణ ప్రసాద్ సీనియర్, జూనియర్ పాల్గొన్నారు




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



*ఎర్రుపాలెం, జనవరి 12, ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే తెలంగాణ గురుకులాల్లో ప్రవేశానికి 5,6,7,8,9తరగతులకు కామన్ ఎంట్రెన్స్ టెస్టు నిర్వహించనుంది. ఆదివారం మధిరలోని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయం నందు ఈ టెస్టుకు సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం, బోనకల్, ముదిగొండ టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల, కళాశాలల ప్రిన్సిపాల్స్ చావా జ్యోతి, పీవీ.పద్మావతి, కె.శ్రీనివాసరావు, మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, కర్నాటి రామారావు, పేరెంట్స్ కమిటీ మధిర మండల అధ్యక్షుడు కనకపూడి రాము పాల్గొన్నారు.

## నేడు బోనకల్ మధిర మండలాల్లో డిప్యూటీ సీఎం పర్యటన



*మధిర జనవరి 12 ప్రభాతవార్త*

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమవారం బోనకల్ మధిర మండలాల్లో పర్యటించనున్నారు. ఉదయం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరగనున్న రైతు భరోసా పై సమీక్ష సమావేశంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రితో కలిసి పాల్గొననున్న ఆయన అనంతరం బోనకల్ మండలంలో సీసీ రోడ్ల భూమి పూజ కార్యక్రమం తో పాటు ప్రైవేట్ కార్యక్రమాల్లో హాజరుకానున్నారు. అనంతరం మధిర మండలంలో సిరిపురం, వంగవీడు, బుచ్చిరెడ్డిపాలెం గ్రామాల్లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజలు చేయనున్నారు. ఈ క్రమంలో పట్టణంలో నూతనంగా తిరిగి ప్రారంభించనున్న ఏకేఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆయన ప్రారంభించనున్నారు. మంగళవారం సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులతో కలిసి నిర్వహించుకునేందుకుగాను క్యాంపు కార్యాలయంలో మధ్యాహ్నం 2 గం.ల వరకు అందుబాటులో ఉండనున్నారని క్యాంప్ కార్యాలయ వర్గాలు, పార్టీ మండల బాధ్యులు సూరంశెట్టి కిషోర్ తెలిపారు.

## స్సాంప్రదాయాలు కొనసాగించడం అభినందనీయం :నందిని



*మధిర జనవరి 12 ప్రభాతవార్త*

తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలను పండుగలను భావితరాలకు అందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీకృష్ణ మందిరం కమిటీ ఆధ్వర్యంలో, మధిర సేవాసమితి ఆధ్వర్యంలో, సుందరయ్య నగర్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విజేతలకు బహుమతులను ప్రధాన అనంతరం ఆయా కార్యక్రమాల్లో మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడంలో మధిర ప్రాంతం అగ్రభాగాన నిలుస్తుంద న్నారు. శ్రీకృష్ణ మందిరం కమిటీ, సుందరయ్య నగర్ వెల్ఫేర్ కమిటీ తొలి ప్రయత్నంలోనే ముగ్గుల పోటీలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నేటితరం యువతకు మన పండగలు సంప్రదాయాలను, అలాగే కలలకు కళాకారులకు పుట్టినిల్లుగా ఉన్నఈ ప్రాంత ప్రాశస్త్యాన్ని గుర్తుంచుకునేలా చూడాల్సిన బాధ్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నందిని కోరారు. ఈ కార్యక్రమాలలో శ్రీకృష్ణ మందిరం కమిటీ అధ్యక్షులు గుండెల సూర్యప్రకాష్ రావు, నిర్వాహకులు కర్లపూడి వాసు, మధిర సేవా సమితి బాధ్యులు వల్లభోతు ప్రసాదరావు, సుందర నగర్ వెల్ఫేర్ కమిటీ కార్యక్రమనిర్వాహకులు కౌన్సిలర్లు మల్లాది వాసు సవిత తో పాటు బాధ్యులు, స్థానిక ప్రజలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పలు ఆలయాల్లో పూజలు చేసిన పొంగులేటి మాధురి



*ఎర్రుపాలెం, జనవరి 12, ప్రభాతవార్త:*

రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి మండలంలోని జమలాపురం, తక్కెళ్లపాడు గ్రామాల్లోని శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి



దేవాలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు చేసిన అనంతరం మాధురి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ కోట రాంబాబు, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యరమల రామచంద్రారెడ్డి, టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ అమరవాది సత్యనారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ అంకసాల శ్రీను, మాజీ సర్పంచ్ మొగిలి అప్పారావు, నాయకులు కృష్ణార్జున్‌రావు, బుర్రా నారాయణ, నన్నపనేని రామారావు, బొగ్గవరపు శ్రీనివాసరావు, కూరపాటి సుందరమ్మ, కోటేశ్వరరావు, కూరపాటి యశోద, చెరుకూరి కోటేశ్వరరావు, ముంగి ఊబయ్య, కూరపాటి సంగీత రమేష్, మల్పూరి శ్రీనివాసరావు, ప్రవీణ్‌కుమార్, తలుపుల విజయబాబు, అయిలూరి రవీందర్‌రెడ్డి, విజయబాబు, వెంకటరెడ్డి, శీలం మాధవరెడ్డి, కర్నాటి వెంకటేశ్వర్‌రెడ్డి, శీలం చిన్నరామిరెడ్డి, కూరపాటి నాగేశ్వరరావు, మేకల రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు



*ఎర్రుపాలెం, జనవరి 12, ప్రభాతవార్త:*

వయనాడ్ ఎంపీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్‌ను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి కట్‌చేశారు. నాయకులు తల్లపురెడ్డి నాగిరెడ్డి, అనుమోలు వెంకటకృష్ణారావు, దేవరకొండ రాజీవ్‌గాంధీ, బండారు నర్సింహారావు, బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు... వేల గొంతుకలతో కదులుదాం...

*రుద్రంపూర్, జనవరి 12 - ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించక కాలయాపన చేయాలని చూస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగత డబ్బులు కావాలా చావు డబ్బు కావాలా నిర్ణయించుకోవాల్సి ఉంటుందని ఎమ్మార్పీఎస్ నాయకులు కొంకటి కృష్ణ అన్నారు, ఆదివారం రుద్రంపూర్ లో ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాదులో జరగనున్న లక్ష డప్పులు వేల గొంతులతో హలో మాదిగ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ డబ్బులతో మాదిగ సోదరుల ఇళ్లకు వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తే తగిన శాస్తి తప్పదని ప్రతి ఇంటి నుండి ఒక డప్పు ఒక గొంతుతో బయలుదేరాలని కోరారు

## క్రికెట్, కబడ్డీ పోటీలను ప్రారంభించిన కర్నాటి



*బోనకల్, ప్రభాతవార్త,*

అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆళ్లపాడు గ్రామంలో పది మండలాల స్థాయి క్రికెట్ ,కబడ్డీ పోటీలు రెండు రోజులుగా జరుగుతున్నాయి. రెండవ రోజు జరుగుతున్న పోటీలను ఆదివారం కలకోట సహకార సంఘం అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు ప్రారంభించారు. గత రెండు రోజులుగా జరుగుతున్నటువంటి క్రికెట్, కబడ్డీ పోటీలను రెండో రోజు ఆయన సందర్శించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక, శారీరక ఉత్సాహాన్ని పొందుపరచి, మానసిక ఒత్తిడిని తొలగించి ఆహ్లాదకరమైనటువంటి శరీర దారుఢ్యా నిర్మాణం కొరకు ఉపయోగపడతాయి. క్రీడల్లో గెలుపు ఓటములను ప్రతి ఒక్కరూ సమానంగా స్వీకరించాలని అన్నారు. ఈ క్రీడల్లో పాల్గొన్న వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ కందుల పాపారావు, బోనకల్ మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మారుపల్లి ప్రేమ్ కుమార్ ,ఎస్సీ సెల్ మండల నాయకులు జట్టెం పుల్లయ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే బాహ్య ప్రపంచం పట్ల అవగాహన పెంచుకోవాలి

*ఎర్రుపాలెం, జనవరి 12, ప్రభాతవార్త:*



విద్యార్థి దశ నుంచే బాహ్య ప్రపంచం పట్ల అవగాహన పెంచుకొని ముందుకు సాగాలని కాకతీయ యూనివర్సిటీ విశ్రాంత అధ్యాపకులు ప్రొఫెసర్ పింగళి నర్సింహారావు సూచించారు. ఆదివారం స్థానిక సర్దార్ జమలాపురం కేశవరావు జూనియర్ కళాశాలలో సిల్వర్‌జూబ్లీ వేడుకలను పూర్వవిద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ జమలాపురం గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి విషయాన్ని చిన్నతనం నుంచే అలవర్చుకోవడం వలన విద్యార్థుల్లో సృజనాత్మకత పెరిగి తద్వారా భవిష్యత్‌లో మంచి కొలువుల్లో స్థిరపడేందుకు వారికి ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు ఓనమాలు నేర్పిన ఉపాధ్యాయుడి నుంచి తాము ఉన్నత చదువులు నేర్పిన కళాశాల అధ్యాపకులను ఎప్పటికీ మరువకూడదన్నారు. అనంతరం కళాశాల వ్యవస్థాపకుడు దండెం సత్యనారాయణరెడ్డి దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేయూ ప్రొఫెసర్ జి.యాదవరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ నాగిరెడ్డి సౌజన్య, ఎం.శ్యాంప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఇందిరమ్మ మోడల్‌హౌస్ ప్రారంభం

**హాజరుకానున్న మంత్రి**
**పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**అన్న ఆదేశం..తమ్ముడు ఆచరణ..**
**వెరసి అందంగా రూపుదిద్దుకున్న ఇల్లు**
**పేదల కలలకు నిజరూపంగా నమూనా**
**కంచర్ల జీవన్‌రెడ్డికి**
**అభినందనల వెల్లువ**
**రాత్రి,పగలు నిర్విరామంగా**
**పనులు నిర్వహణ**
**తుంబూరు దయాకర్‌రెడ్డి, భీమిరెడ్డి**
**శ్రీనివాసరెడ్డి**
**నిరంతరం పర్యవేక్షణతోనే**
**సాధ్యమైందంటున్న మండలవాసులు**

*కూసుమంచి, జనవరి 12 (ప్రభాతవార్త) :*






తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి కూసుమంచి మండల కేంద్రంలో నిర్మించిన మోడల్ హౌస్ రోల్‌మోడల్‌గా నిలువనుంది. ఇటీవల కాలంలో డిసెంబర్ 13 మంత్రి పొంగులేటి జిల్లాలోనే తొలి మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కూసుమంచి మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో శంఖుస్థాపన చేశారు. అదేరోజు గుత్తేదారు జుజ్జులరావుపేట గ్రామ నివాసి కంచర్ల జీవన్‌రెడ్డికి మోడల్ ఇంటి నిర్మాణం బాధ్యతలు అప్పగించారు. మంత్రి ఆదేశాన్ని చిరసావహించిన జీవన్‌రెడ్డి డిసెంబర్ 13నుంచి నేటి జనవరి 13 వరకు నెలరోజులలో రూ.5లక్షల వ్యయంతో ఇంటిని నిర్మించి మంత్రి పొంగులేటికి కానుకగా అందజేశారు. ఈ గృహం నేడు అందంగా ముస్తాబై ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇంత పట్టుదలతో ఇంటి నిర్మాణం పూర్తిచేసిన కంచర్ల జీవన్‌రెడ్డిని మండలపార్టీ శ్రేణులు అభినందిస్తూ ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. పేదలు కన్న కల నిజం చేసేందుకు, రోల్‌మోడల్‌గా ఇంటిని నిర్మించాలని తనపై ఉంచిన బాధ్యతను ఎంతో పట్టుదలతో నిర్వర్తించానని అందుకు కూసుమంచి, ఖమ్మం క్యాంపు కార్యాలయాల ఇన్‌చార్జ్‌లు తుంబూరి దయాకర్‌రెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అందించిన సహకారం, వారి సూచనలు, సలహాలు, నిరంతర పర్యవేక్షణ ఎంతో స్ఫూర్తిగా తీసుకుని మంత్రి పొంగులేటికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు జీవన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. నేడు జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించినవారిలో భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్, పంచాయతీ రాజ్ ఏఈ, చాట్ల పరశురాం, బాసునాయక్, పెంద్ర అంజయ్య, అర్వపల్లి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి మాట శిరోధార్యంగా భావించా..**
**కంచర్ల జీవన్‌రెడ్డి, గుత్తేదారు**



డిసెంబర్ 13 మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం జనవరి 13 భోగి పండుగ నాటికి పూర్తి చేయాలని చెప్పిన మాటను శిరోధా ర్యంగా తీసుకున్నాను. అనుకున్నదే తడవుగా నేను పని ప్రారంభించా. తుంబూరి, భీమిరెడ్డిల సూచనలు, సలహాలతో రాత్రిపగలు నిరంతర పర్యవేక్షణ చేసి అనుకున్న సమయానికి నిర్మాణం పూర్తిచేసి అందించా. ఎంతో ఆనందంగా ఉంది. పేదల కలలు నిజంచేయడంలో నాకు సహకరించిన అధికారులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నా.

## సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

*పినపాక ప్రబాత వార్త, జనవరి 12.*

యువత క్రీడల్లో రాణించాలి.ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.నీయోజవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదివారం మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆయన మండల పరిధిలోని పాండురంగాపురం 10 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. సింగిరెడ్డిపల్లి పంచాయతీ మద్దులగూడెంలో గత మూడు రోజుల నుంచి కెబిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్,క్రికెట్, మహిళలకు ముగ్గులు పోటీలు ఆదివారం ముగిశాయి.క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 20,000 రెండవ బహుమతి 10,000 లు, వాలీబాల్ లో గెలుపొందిన వారికీ మొదటి బహుమతి 20,000,రెండవ బహుమతి 10,000,మూడవ బహుమతి 5000 రూపాయలను,అదేవిదంగా ముగ్గుల పోటీలో గెలిచిన వారికీ మొదటి బహుమతిగా 5,000,రెండో బహుమతి 3,000 మూడో బహుమతి 2,000 నాలుగో బహుమతి 1000 రూపాయలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత,విద్యార్థులు చదువులతోపాటు ఆటల్లో సైతం రాణించాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ వారికి నచ్చిన రంగాలను ఎంచుకొని వాటిలో రాణించి మంచి పౌరులుగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఇ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ రాజకుమార్,క్రీడ నిర్వాహకులు కొరస బాలకృష్ణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడిశాల రామనాథం,పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పరిమి వెంకటేశ్వరరావు, మధుసూదన్ రెడ్డి,పాయం హనుమంతురావు, యువజన నాయకులు కొరస ఆనంద్,తోలెం అర్జున్, కార్యకర్తలు స్థానిక ప్రజలు,క్రీడాకారులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని స్నేహబంధాన్ని పెంపొందిస్తాయి

**-డా.రుక్మాకర్ రెడ్డిసంక్రాంతి క్రికెట్ కప్**

**విన్నర్స్‌గా అనిల్ ॥ భద్రాచలం జట్టు**

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త :*



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని స్నేహబంధాన్ని పెంపొందిస్తాయని క్రీడలతో ఎంతో ఆరోగ్యకరంగా ఉండొచ్చని ములకపాడు ప్రాథమిక కేంద్రం వైద్యులు డాక్టర్ రుక్మాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ములకపాడు క్రీడా మైదానంలో గత 15 రోజులుగా నిర్వహిస్తున్న సంక్రాంతి క్రికెట్ పోటీలు ముగిసాయి. ఫైనల్ మ్యాచ్లో కొత్తూరు జట్టుపై భద్రాచలం అనిల్ 11 జట్టు ఘనవిజయం సాధించింది. మూడో బహుమతిగా లక్ష్మీనగరం జట్టు నాలుగో బహుమతిగా భద్రాచలం చిన్నీ 11 జట్టు విజయం సాధించాయి. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో డాక్టర్ రుక్మాకర్ రెడ్డి, యలమంచి సీతారామయ్య ట్రస్టు సభ్యులు వంశీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ... ఏజెన్సీలోని యువత క్రీడలతో పాటు చదువులతో రాణించాలని, చెడు వ్యసనాలకు బానిస కాకుండా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. యువతకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా యలమంచి సీతారామయ్య ట్రస్టు ఆధ్వర్యంలో అందించడానికి ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లి పృథ్వి, తెల్లం లక్ష్మీనారాయణ, తెల్లం హరికృష్ణ, రేసు శ్రీను, రామిశెట్టి బాలాజీ, కార్తీక్, తునికి కామేష్, కనితి రాముడు, మోతుక్కూరి శ్రీకాంత్, నిర్వాహకులు సుమన్, హేమంత్, గోసుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా ఘనంగా రంగవల్లుల పోటీలు

*సారపాక, ప్రభాతవార్త :*



బూర్గంపాడు మండలం తాళ్ళగుమ్మూరు పంచాయతీ గ్రామస్తులు తేజావత్ అరుణ, రాము ఆధ్వర్యంలో ఆదివారం సత్యనారాయణ స్వామి ఫంక్షన్ హాల్ గ్రౌండ్లో జరిగిన ఈ రంగవల్లుల పోటీలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలు ఉపాధ్యాయులు పద్మావతి, వసుంధర లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. పంచాయతీ పరిదిలోని మహిళలు, బాలికలు ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొనగా మొదటి బహుమతి కే.జోత్స్న, ద్వితీయ బహుమతులు నీలిమ రెడ్డి, టీ.అక్షర, త్రుతీయ బహుమతులు జే.కావ్యశ్రీ,కే.శ్రీసాయి ప్రియలు అందుకున్నారు. కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ బీ బ్లాక్ అధ్యక్షుడు బెల్లంకొండ వాసుదేవరావు, కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు బెల్లంకొండ రామారావు, బెల్లంకొండ ప్రసాద్, పాటి నారాయణ రెడ్డి, లేడా సాంబశివరావు, తెదేపా పినపాక నియోజకవర్గ మహిళా నాయకురాలు తాతా మాధవీలత ,బొద్దోజు ఉమామహేశ్వరరావు, జట్టంగి లాలు, కంది నరేష్, బదావత్ భద్రు, కంటి రమేష్, దాసరి గోపాలరావు, అనుముల లక్ష్మణ్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రామలక్ష్మి ఆధ్వర్యంలో అథ్లెట్ కు ఘనసన్మానం

*సారపాక, ప్రభాతవార్త :*



బూర్గంపాడు మండలం లోని తాళగుమ్మూరులో అంగన్వాడీ టీచర్ గా పని చేస్తున్నకోయగూడెం పంచాయతీలోని కణితి కృష్ణవేణి జనవరి 4వ తారీఖు మరియు ఐదో తారీకు జరిగిన తెలంగాణ స్టేట్ లెవెల్ లో జరిగిన మాస్టర్ అథ్లెటిక్స్‌లో లాంగ్ జంప్ లో సెకండ్ ప్రైజ్ సాధించిన సందర్భంగా, 200 మీటర్స్ సెకండ్ ప్రైజ్ 100 మీటర్స్, థర్డ్ ప్లేస్ 400/100 మీటర్స్ రిలే లో సాధించిన అలాగే త్వరలో కేరళలో జరగనున్న నేషనల్ కూడా సెలెక్ట్ అవ్వడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కోయగూడెం పంచాయతీలోని మాజీసర్పంచ్ ఆధ్వర్యంలో రామలక్ష్మి, గ్రామ పెద్దలు యూత్ ఆధ్వర్యంలో అలాగే కోయగూడెం పంచాయతీలోని ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అలాగే భవిష్యత్తులో ఎన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

## బీజేపీ నూతన కార్యవర్గంలోని సభ్యులను సన్మానం

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండలం శాఖ నుంచి నూతనంగా ఎన్నికైన జిల్లా కౌన్సిలర్ గా నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులుగా ముత్యాల శ్రీనివాస్‌లను రాష్ట్ర ఎన్నికల అధికారి యాడల లక్ష్మీనారాయణల సిఫారసు మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మాట్లాడుతూ మాకు సహకరించిన తాజా మాజీ మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మారావు, జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి సతీష్. సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, ఓబీసీ మార్చ నియోజకవర్గ కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వర్లు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి అన్నం హరీష్, యువ మోర్చా మండల అధ్యక్షులు అన్నం సాయి లక్ష్మణ్, ఇజ్జడ గిరీష్, దినేష్, భద్రాచలం మండల కమిటీ సభ్యులు అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

# రిటైనింగ్ వాల్ నిర్మాణ భూసేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలి

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి**

**పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**రిటైనింగ్ వాల్ నిర్మాణం,**

**భూసేకరణ పనుల పురోగతిపై**

**సమీక్షించిన మంత్రి పొంగులేటి**

*ఖమ్మం, జనవరి 12, ప్రభాత వార్త :*

మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూమి సేకరణకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి, ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ లోని తన నివాసంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ, భూసేకరణ పనుల పురోగతిపై సమీక్షించారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ వివరాలను, నిర్మాణ పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి



మాట్లాడుతూ,మున్నేరు నదీ తీరం వెంబడి రూ. 690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందని, రెండు వైపులా గోడ నిర్మాణానికి ప్రస్తుత అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి నందు 5.1 కిలో మీటర్లు రూరల్ మండలం వైపు, 1.7 కిలో మీటర్ల ఖమ్మం అర్బన్ వైపు నిర్మించవచ్చని అన్నారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం , భూ సేకరణపై పురోగతి వివరాలను ప్రతి రోజూ తెలియజేయాలని అన్నారు. మున్నేరు నది వద్ద క్లియర్ గా ఉన్న 8 కిలో మీటర్ల మేర ట్యాగింగ్ చేయాలని, ఫీల్డ్ లో పెద్ద ఎత్తున అదనపు బృందాలను ఏర్పాటు చేసి పనులు ముమ్మరంగా జరిగేలా చూడాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి సేకరించాల్సిన ప్రైవేట్ భూముల యజమానులతో చర్చించి సదరు భూములను వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా తహసిల్దార్ చర్యలు తీసుకోవాలని అన్నారు. జనవరి 15 నుంచి భూ సేకరణ పురోగతిని ప్రతి రోజూ పర్యవేక్షిస్తానని మంత్రి అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పురోగతి పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. జూలై 15 నాటికి రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు రోజువారి పనుల పురోగతితో షెడ్యూల్ రూపొందించి జనవరి 16 నాటికి సమర్పించాలన్నారు. ప్రభుత్వ భూములలో రిటైనింగ్ వాల్ నిర్మాణం జరిగే లోపు భూసేకరణ ప్రక్రియ పూర్తి అయ్యేలా ప్రాధాన్యతతో రెవెన్యూ అధికారులు పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఇఇ అనన్య, ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాలకు సిద్ధం కండి

**తెలంగాణ ప్రజాఫ్రంట్**

**కరపత్రాల ఆవిష్కరణ**

*ఖమ్మం జనవరి 12, ప్రభాత వార్త:*

తెలంగాణ ప్రజాఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా 4వ మహా సభను విజయవంతం చేసేందుకు ప్రభుత్వ పీజీ కాలేజీలో కరపత్రాల ఆవిష్కరణ దురుశోజు రమేష్ అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మెంతన సంజీవరావు మాట్లాడుతూ...ప్రజాస్వామ్య తెలంగాణ రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వంతో,



పాలకవర్గాలతో, ఆ పాలక వర్గాలకు ప్రాతినిధ్యం వహించే అధికార రాజకీయ వ్యవస్థతో దానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న సామ్రాజ్యవాదం ఫాసిజాలతో మునుపటి కంటే మరింత చైతన్యంతో త్యాగాలకు సిద్ధమై ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ లక్ష్యంతో, విధానాలతో ఏకీభవించే అన్ని ప్రజాస్వామిక శక్తులతో కలిసి పోరాటాన్ని తెలంగాణ ప్రజాఫ్రంట్ (టి.పి.ఎఫ్.) ముందుకు తీసుకువెళ్ళేలా కృషి చేస్తుందన్నారు. అందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా 4వ మహాసభలు దోహదం చేకూరుస్తాయని భావిస్తున్నామన్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 2న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ ప్రజాఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు ,బహుజన కమ్యూనిస్టు నాయకులు కొడకంటి రాంబాబు, విశ్వ సమాజం వ్యవస్థాపకులు జంపాల విశ్వ, , బెజ్జంకి ప్రభాకర్, ఛావ రమేష్,రామటెంకి అశోక్,కోయిని వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 12 ప్రభాతవార్త*

ఖమ్మం ఖానాపురం హవేలీ, ఎన్. టి.ఆర్ బైపాస్ లోని హోటల్ రెస్టిన్ లో ఆదివారం వైరా మండలం,రెబ్బవరం జిల్లా పరిషత్ పాఠశాల 1989.వ బ్యాచ్ కు చెందిన 10.వ తరగతి విద్యార్థుల పూర్వ ఆత్మీయ సమ్మేళనం పండుగ వేడుకల జరిగింది. సరిగ్గ 35.ఏళ్ళ క్రితం 10.తరగతి పూర్తి చేసుకొని,ఉద్యోగ, వ్యాపార,వివిధ రంగాల్లో ఎక్కడెక్కడో స్థిరపడిన అలనాటి విద్యార్థిని, విద్యార్థులు ఒకే వేదిక పైకి వచ్చిన ఆ మధురమైన క్షణాలు, ఒకరి కొకరి ఆత్మీయ పలకరింపులు చూపరులను సైతం ఆనందం కలిగించాయి. గురువు బండారుపల్లి.వెంకయ్యకు ఘన సన్మానం........ 1989.రెబ్బవరం జిల్లా పరిషత్ పాఠశాలలో తమకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించిన గురువు బండారుపల్లి.వెంకయ్యను పూర్వ విద్యార్థులు దుష్యాలువ కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా తమ గురువు యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని,పాదాభి వందనం చేసి,వారి దీవెనలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని,విద్యార్థులు బండారు.జ్యోతి, దోసపాటి.బుజ్జి, డి.రాణి, స్వరూపరాణి, పల్లపోతుల.రవికుమార్, కేసా. వెంకటగురునాదం, ఎస్.కె.ఇబ్రహీం, తూము. అజయకుమార్, బాలబోయిన.నరసింహారావు, పంగా.కొండల్ రావు తదితర పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామంలో రేషన్ షాపు ప్రారంభించిన ఎమ్మార్వో లూధర్ విల్సన్

*రఘునాథపాలెం జనవరి 12 ప్రభాత వార్త*



మండల కేంద్రంలోని పువ్వాడ ఉదయ నగర్ గ్రామంలో అదివా రం రేషన్ షాపును రఘునాథపాలెం మండలం తహసిల్దార్ లూధర విల్సన్ ప్రారంభించారు. డిసెంబర్ 2న గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు పర్యటించిన సందర్భంగా గ్రామస్తులు రేషన్ షాపు లేదని ఇబ్బంది పడుతున్నామని విన్నవించగా వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే గ్రామంలో రేషన్ షాపు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశానుసారం నేడు గ్రామంలో రేషన్ షాపును మండల ఎమ్మార్వో లూధర్ విల్సన్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సిద్దిక్,కంపటి వెంకన్న,డీలరు నందా, రఫీ, నూతన్ ప్రసాద్, సందీప్, జరీనా, జ్యోతి, నాగమణి, ఇస్మాయిల్, శివ, సాధిక్ పాషా, విజయ్,రామ్మూర్తి, బత్తుల వెంకన్న, గ్రామస్థులు, మహిళలు పాల్గొని పదేళ్ల వాళ్ళ కళ సహకారమైందని ఆనంద ఆనందం వ్యక్తం చేసారు.




# యువతకు మార్గదర్శి స్వామి వివేకానంద

*ఖమ్మం కల్చరల్ జనవరి 12 ప్రభాతవార్త:*



ఖమ్మం 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక ముస్తఫానగర్ గుర్రాల సెంటర్ ఏరియా నందు స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమం లో భాగంగా మాట్లాడుతూ ఆధ్యాత్మిక , యోగతత్వలో వారి ఆశయాలను యువత పాటించాలని సతప్రవర్తన తో ప్రతీ ఒక్కరు దేశ భద్రత ను కాపాడటంలో ముందు ఉండాలి అని వ్యాఖ్యనించటం జరిగింది . ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ , వీరవెల్లి రాజేష్ , మంద సరస్వతి , శేఖర్ , మార్తి ప్రసాద్ , రిగాన్ ప్రతాప్ , పిల్లలమర్రి వెంకటనారాయణ , శ్యామ్ , రాము , ఖాదర్ , దుర్గాప్రసాద్ రెడ్డి , ఫణి కుమారి , గవర్దన్ , జనార్దన్ , తుమ్మ శివ , బండారు శ్రీను మరియు బిజెపి పదాధికారులు కార్యకర్తలు పాల్గొనటం జరిగింది .

# ప్రజా సాంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేయండి

**ఏ సుబ్రహ్మణ్య కుమార్ పిలుపు**

*ఖమ్మం కల్చరల్ జనవరి 12 ప్రభాత వార్త :*



ఈనెల 23 24 తేదీలలో సంగారెడ్డి లో జరగనున్న ప్రజా సాంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు సుబ్రమణ్య కుమార్ అన్నారు . ఆదివారం ఖమ్మం సుందరయ్య భవనం నందు జరిగిన ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రజానాట్యమండలి నాటి నుండి నేటి వరకు ప్రజా చైతన్యమే ధ్యేయంగా పనిచేస్తున్నదని అందులో భాగంగానే వివిధ రకాల ప్రజా సమస్యలనే ఇతివృత్తాలుగా తీసుకొని వీధి నాటకాలను ప్రదర్శిస్తున్నదని ఈ సందర్భంగా వీధి నాటికలు, డప్పు ,కోలాటం, ఒగ్గు కథ, చిరుతల కథ ,వంటి ప్రజా కళారూపాలను ఈ సందర్భంగా ప్రదర్శించడం జరుగుతుందని కావున ఈ నెల 23 24 తేదీలలో జరిగే ప్రజా సాంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేయాలని సంగారెడ్డి తరలిరావాలని దీని ని కళాకారులు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ జిల్లా కమిటీ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నామ లక్ష్మీనారాయణ, వేముల సదానంద్ జిల్లా నాయకులు మోటమర్రి జగన్మోహన్రావు నందిగామ కృష్ణ ,మారుతి కొండలరావు, షేక్ ఇమామ్,, నోముల పుల్లయ్య, జ్యోతి,లింగయ్య, ఆంథోని ,మల్లయ్య పాపా చారి వీరబాబు రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.




## మణుగూరు వాసవీక్లబ్ అధ్యక్షునిగా మిట్టపల్లి శ్యామ్

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి12 :*



మణుగూరు మండలం వాసవీక్లబ్ అధ్యక్షునిగా మిట్టపల్లి శ్యామ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మంలోని వాసవీకన్యకాపరమేశ్వరి కమ్యూనిటీహాలులో వాసవీ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, ఆర్‌సీ శ్రీలత, ఐపీసీలు పెండ్యాల రోజా, బండారి నర్సింహారావుల చేతులమీదుగా కాలర్, బ్యానర్ అందజేసి ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మిట్టపల్లి శ్యామ్ మాట్లాడుతూ.. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించేందుకు కృషిచేస్తానని, తన ఎన్నికకు సహకారం అందించిన దోసపాటి వెంకటేశ్వరరావు, బండారి నర్సింహారావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ ప్రతినిధులు కంకటాల సాయి, స్వరాజ్యం, సుగ్గల ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గులపోటీ విజేతలకు బహుమతులు ప్రధానం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి12 :*



మణుగూరు మండలం విప్పలసింగారం గ్రామంలో సంక్రాంతి ముగ్గులపోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సతీమణి పాయం ప్రమీల పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కనకయ్య, పాల్వంచ రాములు, కాంగ్రెస్‌పార్టీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి12 :*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో రామానుజవరం ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు వి.వి.కోటేశ్వరరావు, మణుగూరు జడ్పీకోఎడ్యుకేషన్ హైస్కూలుకు చెందిన కె.పరమయ్యలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం ఘనంగా సన్మానించారు. జాతీయస్థాయి వందరోజుల యోగా కార్యక్రమంలో క్రమం తప్పకుండా వందరోజులు అన్ని యోగాసనాలు పూర్తిచేసినందుకు హాబిల్డ్ సంస్థ ద్వారా యోగా వరల్డ్‌రికార్డు సర్టిఫికెట్ అందుకున్న సందర్భంగా వి.వి.కోటేశ్వరరావును, మణుగూరు జడ్పీస్కూల్ టీఎల్‌ఎం నమూనా సౌత్‌ఇండియాకు ఎంపికైన సందర్భంగా కె.పరమయ్యను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినందించి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి ముగ్గుల పోటీలు అభినందనీయం

**- ముగ్గులపోటీ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి12 :*





మణుగూరు మండల కేంద్రంలోని 220కేవీ సబ్‌స్టేషన్‌ఏరియాలో లయన్స్‌క్లబ్ ఆఫ్ లెజెడ్స్ మణుగూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సంక్రాంతి ముగ్గులపోటీ విజేతలకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి ధనలక్ష్మికి రూ. 5వేలు, ద్వితీయ బహుమతి గెలుచుకున్న అనితకు రూ. 3వేలు, తృతీయ బహుమతి ఉదయశ్రీ, నాగదర్శినిలకు రూ. వెయ్యి చొప్పున ప్రైజ్‌మనీ అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సంక్రాంతి సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ లెజెడ్స్ మణుగూరు వారి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ నిదర్శనమన్నారు. పినపాక నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ప్రజలకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ పాలన అరాచకం

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్.**

*అశ్వాపురంటౌన్, ప్రభాతవార్త, జనవరి 12.*



భువనగిరి బిఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ యూత్ నాయకులు గుండా గిరి చేయడానికి తీవ్రంగా ఖండించిన అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్, కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనాన్ని ప్రజలు గమనిస్తే ఉన్నారని వారికి ఎప్పటికైనా తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.అమలు గాని హామీలు ప్రజలకు ఆశపెట్టి, మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన తరుణంలో కూడా హామీలు అమలు చేయకపోవడంలో విఫలమైంది అని దేశంలో ఎక్కడ లేనటువంటి రైతుబంధు కార్యక్రమాన్ని కెసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసి రైతులను రాజుగా చేశాడు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పేదవాడిగా చూడాలని ఆలోచన ఉన్నది అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తూ పార్టీ ఆఫీసులపై దాడికి దిగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజాపాలన కాదు అని నిరూపిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ వైస్ ఎంపీపీ కంచుకట్ల వీరభద్రం, మొండికుంట మాజీ సర్పంచ్ మరి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ మేడవరపు సుధీర్, సీనియర్ నాయకులు సూది రెడ్డి గోపిరెడ్డి, కందుల కృష్ణార్జునరావు, పాపారావు, సురేందర్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

*భద్రాచలం ప్రభాతవార్త:*



స్వామి వివేకానంద162వ జయంతిని పురస్కరించుకొని స్థానిక రామకృష్ణ మఠం ఆవరణలో ఆదివారం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యాన్ని, సర్వమత సమ్మేళనాన్ని దశ దిశలా వ్యాపింప చేసిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని, అతని అడుగుజాడల్లో నేటి యువత నడవాలని వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలుపుతూ... యువకులకు యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సెక్రెటరీ మరియు జాయింట్ సెక్రెటరీ బస్వోజు వెంకటేశ్వర్లు, గగ్గూరి బాలకృష్ణ మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తులు స్వామి వివేకానంద ఒకరిని నేటి యువత అతను ఆదర్శ ప్రాయుడని తెలియజేశారు. డాక్టర్ ఎల్ కాంతారావు గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, పార్థసారధి, సుబ్బరాజు రాంబాబు రామరాజు తదితరులతో పాటు మారుతి నర్సింగ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు

*పినపాక ప్రభాత వార్త, జనవరి 12.*




గురువులకు ఘన సన్మానం. స్నేహితుల ఆత్మీయ పలకరింపులు, ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు.మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. గత 50 ఏళ్లలో ఆ పాఠశాలలో విద్యనభ్యసించి,హాజరైన వారికి పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్య నిర్వాహక కమిటీ మర్యాదలు చేశారు. స్నేహితులు అందరూ ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుని అలనాటి అనుభవాలను గుర్తు చేసుకున్నారు.కమిటీ కన్వీనర్ ఎస్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అత్యున్నత సర్వీసుల్లో సేవలంది స్తున్న ఐఆర్ఎస్ లు రాయ వెంకటేశ్వర్ రెడ్డి, కంది ప్రవీణ్,జడ్పీ సీఈఓ గా విధులు నిర్వహిస్తున్న హరిహరనాథ్, ఎన్నారైలుగా స్థిరపడ్డ కంది విశ్వ భరత్ లతో పాటు,పలువురు వైద్యులు,ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, వ్యాపార వేత్తలు ప్రతినిధులుగా ఈ పాఠశాలలో విద్యను అభ్యసించి ప్రయోజకులుగా తయారయ్యారన్నారు. అనంతరం ఐ ఆర్ ఎస్ లు రాయ వెంకటేశ్వర్ రెడ్డి,కంది ప్రవీణ్ లు మాట్లాడుతూ పాఠశాల నుంచి ఎంతో మంది విద్యావంతులు అత్యున్నత స్థాయిలో ఉన్నారని, భవిష్యత్తులో మరింతమంది ఉన్నత విద్యను అభ్యసించి ప్రయోజకులుగా తయారుకావాలనే సదాశయంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పాఠశాలకు శాశ్వత క్రీడా మైదానాన్ని కూడా కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను మంచి ప్రయోజకులుగా విద్యాబుద్ధులు అందించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పూర్వ విద్యార్థులను ఆకట్టుకున్నాయి.

## గిరిజన దర్బార్ రద్దు

*భద్రాచలం ప్రభాతవార్త :*



సోమవారం నాడు భోగి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు అయినందున ఐటీడీఏ లోని గిరిజన దర్బార్ రద్దు చేసినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. భోగి పండుగ సెలవు కాబట్టి ఐటీడీఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండని కారణంగా ఆదివాసి గిరిజన ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ఐటీడీఏ కార్యాలయం కు రావద్దని ఆయన తెలిపారు. అదేవిధంగా భద్రాది ఐటిడిఏ పరిధిలో ఉన్న ప్రజానీకానకందరికీ భోగి మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సబ్ మార్కెట్ యార్డ్ సమస్యలపై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు వినతి



జూలూరుపాడు, జనవరి 12 - ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ కు సంబంధించిన పలు సమస్యలను స్థానిక ట్రేడర్లు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రత్తి సబ్ మార్కెట్ సమస్యలపై అధికారులకు తెలియపరుస్తున్న సమస్య పరిష్కారం కావడం లేదని వారి పేర్కొన్నారు అయితే సమస్య రైతులకు కాదు ఇప్పుడు వ్యాపారస్తులకు ఇబ్బందిగా మారింది కొందరు గిరిజన ప్రాంతాల్లో వ్యాపారాలు గిరిజనేతరులు చేయకూడదనీ. మార్కెట్ యార్డ్ కు కరెంటు సౌకర్యం ఎట్లా కల్పించారంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారనే విషయాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కుల సంఘాలు అభివృద్ధినీ కూడా చూడాలని,1/70 చట్టాలను సాకుగా చూప వద్దని ,చట్టాల ను చట్టాలుగా చూడాలని అభివృద్ధిని కూడా చూడాలని చెప్పారు. గిరిజనులు గిరిజనేతరులు అనే భావన రావద్దని అందరూ సమాజంలో కలిసి ఉండాల్సిందేనని, చట్టాన్ని ఎవరు తమ చేతుల్లోకి తీసుకోవద్దని. నష్టపోయేది సబ్ మార్కెట్ లో పనిచేసే వందలాదిమంది కూలీలే అని ఆయన గుర్తు చేశారు అయితే విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో వ్యాపారస్తులు ముందే విద్యుత్ అధికారులతో మాట్లాడి విద్యుత్తును పునరుద్ధరించాలని ఆదేశించారు. సబ్ మార్కెట్ ను పూర్తి స్థాయి మార్కెట్ గాత్వరలోనే అభివృద్ధి పరుస్తామని ప్రభుత్వం పది ఎకరాల స్థలాన్ని ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. మార్కెట్లో పనిచేస్తున్న హమాలీలకు సైతం భద్రత కల్పిస్తామని వారి కి మోలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ ట్రేడర్లు పెండ్యాల రామ నర్సింహారావు అన్వర్, తొండెపు నవీన్ కుమార్ ,దాచేపల్లి రమేష్ ఉడతా వేణుగోపాలరావు దుగ్గి న్నీ బసవయ్య ,కడియాల శ్రీనివాసరావు ఎల్లంకి నాగేశ్వరరావు నున్న కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు భోగి,సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, జనవరి 12 - ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండగ సకల సంపదలతో విరజిల్లాలని... కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావడంతో పాటు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలి అన్నారు. అలాగే గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## పడిగ సావిత్రమ్మ మృతి

కామేపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:

మద్దులపల్లి గ్రామానికి చెందిన పడిగ సావిత్రమ్మ (76) ఆదివారం మృతి చెందారు..గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందారు.గ్రామీణ పేదల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతూ పార్టీ కార్యకలాపాలను నిర్వహిస్తున్న ప్రధాన నాయకులు పడిగ యర్రయ్య సతీమణి సావిత్రమ్మ.వారికి వారి కుటుంబానికి భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్టు లెనినిస్ట్) ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.ఖమ్మం జిల్లాలో మొట్ట మొదటిగా భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్టు లెనినిస్ట్) పార్టీని స్థాపించిన పడిగ యర్రయ్య సతీమణి పడిగ సావిత్రమ్మకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు కలరు.

## గత స్మృతులతో ఆత్మీయ సమ్మేళనం



ఇల్లెందు అర్బన్ , ప్రభాతవార్త :

శుభోదయం హై స్కూల్ లో 2004 05 సంవత్సరం లో పదో తరగతి బ్యాచ్ వారంతా 20 సంవత్సరాల తరువాత ఆదివారం అందరూ ఒకచోట చేరి సందడి చేశారు. వారి తీపి జ్ఞాపకాలను మరియు మధుర స్మృతులను గుర్తు చేసుకుని సంతోషాలతో వెలిగిపోయారు. విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను సత్కరించారు. కుటుం బ, ఉద్యోగం, ఇళ్లు, కుటుంబ సభ్యుల వివరాలను చెప్పుకుంటూ ఆనందంగా గడిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి భోజనం చేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త :

పట్టణంలోని శారద విద్యానికేతన్ హై స్కూల్ లో 19992000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాత జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. గురువులందరూ తమకు విద్యాబుద్ధులు నిలపడం వల్లనే తామందరము ఒక స్థాయిలో ఉన్నామని పేర్కొన్నారు. అనంతరం విద్యా నేర్పిన గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కికెట్ పోటీలను ప్రారంభించిన సీఐ

గుండాల, ప్రభాతవార్త :

గుండాల పిఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో జి పి ఎల్ 5 క్రికెట్ కప్ 2025 క్రికెట్ టోర్నమెంట్నిని గుండాల సీఐ రవీందర్ ఆదివారం ప్రారంభించారు. మాట్లాడుతూ క్రికెట్ పోటీలు ఇంత ఘనంగా నిర్వహించడం గుండాల పిఎస్ఆర్ పి వి ఆర్ యూత్ సభ్యులకు



అభినందనలు తెలియజేశారు అనంతరం ఇరుజట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని సిఐ రవీందర్ గారు క్రికెట్ ఆడి టోర్నమెంట్ ని ప్రారంభించారు, ప్రతి సంవత్సరం నిర్వహించే పోటీలలో ప్రతి ఒక్కరు గెలుపే ధ్యేయంగా స్నేహపూర్వకంగా పాల్గొనాలని సూచించారు, క్రీడల వల్ల ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉండవచ్చని యువత చెడు మార్గంలో వెళ్లకుండా విద్య క్రీడలపై దృష్టి సాధించాలని తెలియజేశారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిన గెలిచిన క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి గుండాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య గారు, పిఎస్ఆర్ పివిఆర్ కోఆర్డినేటర్ ఎస్కే ఖదీర్ గారు ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒకే బుచ్చయ్య గారు గుండాల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ధార అశోక్ గారు, రోల్లగడ్డ మాజీ సర్పంచ్ అజ్మీర మోహన్,ముత్తాపురం మాజీ ఉపసర్పంచ్ మోకాళ్ళ శంకర్,కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మోకాళ్ళ బుచ్చయ్య,ప్రముఖ వ్యాపారవేత్త మానాల వెంకన్నగారు, టిడిపి సీనియర్ నాయకులు ఇల్లందుల అప్పారావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

యువత వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ నోటరీ అడ్వకేట్ దంతాల ఆనంద్ తెలిపారు. వివేకానందుడి జయంతిని పురస్కరించుకుని ఆయన మాట్లాడారు. ఆత్మవిశ్వాసం ఉంటే ఎంతటి కార్యక్రమాన్నైనా సాధించ వచ్చని, పిరికితనం మనిషిని నిర్వీర్యం చేస్తే ఆత్మవిశ్వాసం విజయ తీరాల వైపు నడిపిస్తుందని స్వామి వివేకానంద సూచించారని కావున నేటి పరిస్థితులలో యువత వివేకానంద సూచనలు పాటించాలని అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువత అన్ని రంగాలలో ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా గాయత్రి పరివార్, ఆర్ఎస్ఎస్, వాకర్స్ క్లబ్ సభ్యులు దంతాలు ఆనంద్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ. జక్కుల శంకర్, సతీష్ ఖండేల్వాల్, అప్పలరాజు, విశ్వనాథం, అయితా విశ్వేశ్వరరావు, రాజయ్య, దాస్యం సురేందర్, యాదగిరి, సుదర్శన్ కోరి, మహేష్, రాము లోనియా, సోమయ్య, జయ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ వస్తువుల వినియోగాన్ని మానండి..



ఇల్లందు, జనవరి 12, ప్రభాతవార్త:

ఇంట్లో మనం వాడుతున్న కల్తీ, కెమికల్ వస్తువులను పూర్తిగా వినియోగించడాన్ని మానాలని ఐఎంసి ప్రతినిధి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజేష్ సూచించారు. ఆదివారం స్థానిక 24 ఏరియాలో జరిగిన ఆయుర్వేదం పై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మనం పీల్చే గాలి, నీరు, తింటున్న ఆహారం కూడా పూర్తి కల్తీ మయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. బియ్యం, కూరగాయలను పురుగుమందులతో పండిస్తున్నారని, వాటిని తిని అనారోగ్యానికి గురవుతున్నామన్నారు, ఉదయం లేచిన దగ్గర నుండి పేస్టు, సబ్బులు, షాంపులు, మనం వాడుతున్న ఆయిల్, ఉప్పు, ఇవన్నీ కూడా కెమికల్స్ తో కూడుకున్నాయన్నారు. వీటి వాడకం వలన షుగర్, బిపి, థైరాయిడ్, మలబద్ధకం, పిసిఒడి తదితర సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. వీటి నుండి బయట పడాలంటే ఆయుర్వేద వస్తువులను, మందులను వాడడమే శరణ్యం అన్నారు. మనిషి పుట్టక ముందే ప్రకృతి ఉన్నదని, ప్రకృతి నుండి వచ్చే అనేక ఔషధ మొక్కల నుండి ఆయుర్వేద వస్తువులు, మందులను ఐ ఎం సి కంపెనీ ఉత్పత్తి చేస్తున్నదని, అవి మనకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయుర్వేధాన్నివాడి అందరూ ఆరోగ్యంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సారయ్య, రాజారాం, వార్డ్ కౌన్సిలర్ రవి, ఐ ఎం సి ప్రతినిధులు మాటేటి మధు, కల్లేపల్లి రవి, సరికొండ ప్రసాద్, తాడూరి రాజశేఖర్, బత్తుల రాధాకృష్ణ, గౌరిశెట్టి విజ్ఞాన్, సలీం తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



రుద్రంపూర్, జనవరి 12 - ప్రభాతవార్త: భారతదేశ మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ మనవరాలు, యుపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ కుమార్తె ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం రామవరం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐ ఎన్ టి యూ సి నాయకులు, సింగరేణి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పాత్ర మరువలేనిదని, కాంగ్రెస్ హయాంలోనే అనేక సంస్కరణలు జరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రామవరం కాంగ్రెస్ నాయకులు హరి సింగ్,ఎస్.కె హుస్సేన్, సత్యరాజు, లాల్ మొహమ్మద్,లక్ష్మీనారాయణ,పెంటా రెడ్డి శీను,అయూబ్, రవీందర్, కొమరయ్య, కే కళ్యాణ్,రాహుల్ రెడ్డి, మధు, రాజ్ కుమార్, రవీందర్, శ్రీనివాస్ ,బాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డిఫరెంట్లీ ఏబుల్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మాలోత్ జగ్గుదాస్



కొత్తగూడెం టౌన్, జనవరి 12 - ప్రభాతవార్త: తెలంగాణ డిజబుల్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా మాలోతు జగ్గుదాస్, కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆదివారం స్థానిక పోస్ట్ ఆఫీస్ సమీపాన నూతన కార్యాలయంలో జరిగిన సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి లేనినా ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా వ్యాప్తంగా దివ్యాంగ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని, వారికి హామీ ఇచ్చినారు. దివ్యాంగుల సమావేశాల కొరకు తమకు భవనం లేక ఇబ్బందులు పడుతున్నామని టీపీపీఎస్ అధ్యక్షులు సతీష్ గుండవనేని తన దృష్టికి తీసుకురాగా వెంటనే భవనాన్ని కేటాయించినట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దివ్యాంగులు చాలా ఉత్సాహంగా అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని,దివ్యాంగులు శరీరక లోపం ఉన్న వారు మానసికంగా చాలా బలవంతులుగా ఉంటారని, శరీరక లోపాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యోగులుగా స్థిరపడడం గర్వ కారణం అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు వాసిరెడ్డి.... దివ్యంగుల సమస్యలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన ఎన్నికైన గౌరవ అధ్యక్షులు. కొండలరావు,మీనాక్షి జిల్లా అధ్యక్షులు మాలత్ జగ్గుదాస్, ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మా, కార్యనిర్వాహక అధ్యక్షులు. గుండేటి రాము, యాకుబ్. హ్యాపీ హఫీసుద్దీన్ , కోశాధికారి రమణయ్య, మహిళ ప్రధాన కార్యదర్శి. ఉపేంద్రమ్మ, అసోసియేట్ ప్రెసిడెంట్. ఇస్లావత్ శంకర్, బానోతు గన్యా, వరలక్ష్మీ, కార్యదర్శులు వశ్యా, ఎమ్. ఖీర్య,కళాబాబు రెడ్డి, గోపీచంద్, భద్రు, సాంస్కృతిక సారథి రేణుక, మహిళా కార్యదర్శులు ఏ. ధనలక్ష్మీ, మృదుల, సీతామాలక్ష్మీ, వెంకటరమణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

కొత్తగూడెం టౌన్, జనవరి 12 - ప్రభాతవార్త: మకర సంక్రాంతి, వివేకానందజయంతి సందర్భంగా శనివారం విశ్వహిందూ పరిషత్ కొత్తగూడెం భజనమందిర్ రోడ్ లో గల వివేకానంద విద్యాలయంలో ముగ్గుల పోటీ నిర్వహించటం జరిగింది. విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు వందనపు శ్రీధర్, జిల్లా కోశాధ్యక్షులు ఎం.విశ్వనాథ శర్మ, పట్టణ సహ కార్యదర్శి నాగుల రవికుమార్ జిల్లా సభ్యులు భాస్కర రెడ్డి, ఆగుళ్ల సుజాత రేగడి విజయలక్ష్మీలు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీకి న్యాయ నిర్ణేతలుగా టీచర్ ఝాన్సీ, విచ్చేసి ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు.



## క్రాంతి జూనియర్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



వైరా, జనవరి12,ప్రభాతవార్త: ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ముగ్గులు వేసి ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, భారతదేశంలో కులమతాలకు అతీతంగా పేద, ధనిక బేధం లేకుండా జరుపుకునే అత్యంత ప్రముఖమైన పండుగ అని, అదేవిధంగా ఈ పండుగ భౌగోళికపరంగా సూర్యుని మార్పుని కూడా సూచిస్తుందని అన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో విద్యాసంస్థలు చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, అధ్యాపకులు చైతన్య, లత, ధనమ్మ, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, అధ్యాపకులు వేణు, మజీద్, రాము, నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రియాంక గాంధి పుట్టినరోజు వేడుకలు



వైరా, జనవరి12,ప్రభాతవార్త: ఆల్ ఇండియా కాంగ్రెస్ నాయకురాలు వయనాడు ఎంపి ప్రియాంకగాంధి పుట్టినరోజు సందర్భంగా వైరా మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు గొండెల రవికుమార్ ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ క్యాంపు ఆఫీస్ నందు ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ క్యాంపు కాఫీస్ నందు రాందాస్‌నాయక్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర నాయకులు కట్ల రంగారావు, జిల్లా నాయకులు మిట్టపల్లి నాగి, కట్ల సంతోష్, మండల అధ్యక్షులు శీలం నర్సిరెడినడ, టౌన్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కొణిజర్ల అధ్యక్షులు సూరంపల్లి రామారావు, వైరా మండల నాయకులు దార్న రాజశేఖర్, కల్వ సుజాత, ఆర్యవైశ్య అభిమాన సంఘం నాయకులు గ్రంధి ప్రవీణ్, తాడికొండ రాము, మిట్టపల్లి రాఘవరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, మైలవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దు

కొత్తగూడెం, జనవరి 12 - ప్రభాతవార్త: సోమవారం నాడు భోగి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు అయినందున ఐ డి ఓ సి కార్యాలయంలో జరుగు ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. భోగి పండుగ సెలవు కాబట్టి అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండని కారణంగా ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ఐ డి ఓ సి కార్యాలయం కు రావద్దని ఆయన తెలిపారు.




## ఆర్ఎంపి, పిఎంపిల క్యాలెండర్‌ల ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట రూరల్, జనవరి 12 ప్రభాతవార్త: ఆర్ఎంపి, పిఎంపిల ఆధ్వర్యంలో రూపొందించబడిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆవిష్కరించారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, వైద్యో నారాయణో హరి అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపి, పిఎంపిల సేవలు అమోఘమని అన్నారు. గ్రామీణ వైద్యుల చట్టబద్ధత గురించి అసెంబ్లీలో ప్రస్తావిస్తానని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్, రాష్ట్ర ఆర్ఎంపి, పిఎంపిల రాష్ట్ర అధ్యక్షులు శివగాని వెంకటరెడ్డి, సత్యవరపు జగదీష్, కొమరయ్య, టి కృష్ణ, వలీ, వేల్పుల సత్యనారాయణ, పుల్లారావు, గోవిందరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కొబ్బరి రైతుల సమావేశం




అశ్వారావుపేట రూరల్, జనవరి 12 ప్రభాతవార్త: ఆంధ్రాలోని రావులపాలెంలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి కొబ్బరి రైతుల సమావేశంలో రాష్ట్ర సాగుదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కొబ్బరి రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తుంబూరు మహేశ్వరరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్యలు తెలంగాణలో సిడిబి ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ సిడిబి చైర్మన్ శుబా నాగరాజన్‌కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో 9వేల ఎరాలకు పైగా కొబ్బరిసాగు అవుతుందని అందులో 5వేలకు పైగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే ఉందన్నారు. అదే విధంగా పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని రైతు నాయకులు కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు

జూలూరుపాడు, జనవరి 12 - ప్రభాతవార్త: శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు ఆదివారం పాపకొల్లు గ్రామానికి చెందిన బానోత్ సునీతకు సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నవీన్ రాథోడ్, జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొడుమూరి కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు ధర్మరాజుల వెంకటనారాయణ, నిమ్మటూరి కనకయ్య, మద్దిశెట్టి వంశీ, బట్టు నరసింహారావు, జబ్బా కృష్ణయ్య, తదితరులు. ఉన్నారు

# పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో స్వామి ప్రతిష్టలు..

**మార్చి రెండవ తేదీన ధ్వజస్తంభ ప్రతిష్టలు**
**3.రోజులపాటు అంగరంగ వైభవంగా హోమాలు...**
**స్మార్త ఆగమ శాస్త్ర పండితులు పరిపూర్ణాచార్యులు...**

*కారేపల్లి జనవరి 12: ప్రభాతవార్త*



మండల కేంద్రమైన కారేపల్లిలో ఇటీవల నూతనంగా నిర్మించిన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మార్చి రెండో తేదీన గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహాలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టలు ఉన్నాయని ప్రముఖ స్మార్త ఆగమ వాస్తు జ్యోతిష్య పండితులు దోనోజు పరిపూర్ణాచార్యులు తెలిపారు. ఆదివారం కారేపల్లిలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో నిర్వాహకులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సమావేశమై మార్చి రెండవ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల 58 నిమిషాలకు స్వామి వారి విగ్రహ ప్రతిష్టలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టలు చేసేందుకు ముహూర్తం నిర్ణయించారు. వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో స్వామి ప్రతిష్టల సందర్భంగా మూడు రోజులపాటు హోమాలతో పాటు పలు రకాల ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు తుమ్మోజు రామమూర్తి, వేములూరి కోటాచారి తెలిపారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు మాట్లాడుతూ పోతులూరి గోవిందమాంబ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలు పూర్తిగా కులమతాలకతీతంగా అన్ని వర్గాల పెద్దలతో కలిసి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రతిష్టా కార్యక్రమాలలో సమస్త జనులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలకు పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాస్తు సిద్ధాంతి వెంగళం నాగ బ్రహ్మాచారి, గ్రామపెద్దలు ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీర ప్రతాప్, ఎర్ర నరసింహారావు, ఎర్ర మాధవ్, ఓరుగంటి రంగ, కొమ్ము ఉపేందర్, అద్దంకి వీరభద్రా చారి, పోలోజు రామాచారి పోలోజు ఉపేంద్రచారి, గుండోజు కృష్ణయ్య, అబ్బనపురి వెంకటేశ్వర్లు, సురేందర్ మానియార్, సురేష్ బూబ్, అనంతారపు వెంకటాచారి, వాసు, కల్లూరి నాగచారి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘకాల పోరాట ఫలితమే కార్మికుల సంక్షేమ నిధి బీమా సౌకర్యం

## సిఐటియు లో చేరిన పెయింటింగ్ వర్కర్స్

*కారేపల్లి జనవరి 12 ప్రభాతవార్త*



కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సుదీర్ఘ పోరాటం ఫలితమే నేడు కార్మికుల సంక్షేమ నిధి బీమా సౌకర్యం సాధించుకోగలిగామని: బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ముదాం శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కారేపల్లి బాగం రామ నర్సయ్య భవన్ లో కేలోత్ రవి అధ్యక్షతన జరిగిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెయింటింగ్ వర్కర్స్ సిఐటియులో చేరారు వారికి సంఘం సభ్యత్వాలు ఇచ్చి సిఐటియు కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగాయూనియన్ జిల్లా నాయకులు ముదాం శ్రీనివాసరావు మాట్లాడుతూ 20 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి, కార్మికులకు బీమా సౌకర్యంను సాధించుకోగలిగామన్నారు. సిఐటియు మార్గదర్శకంలో కార్మికులు తమ హక్కుల కోసం చేసే పోరాటాలతో పాటు పని ప్రదేశంలో జరిగే సమస్యల పరిష్కారంకు నిరంతరం కృషి చేస్తుందన్నారు. భవన నిర్మాణ రంగంలో 56 విభాగాలకు చెందిన కార్మికులు ఉన్నారని వారందరినీ ఐక్యం చేసి ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను లబ్ధి చేకూరాలని సిఐటియు ఆకాంక్ష అని అన్నారు. కేంద్రంలోని బిజెపి కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుందని కార్మికుల హక్కుల కాలరాయటానికి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందన్నారు. సిఐటియులో చేరిన ప్రతి కార్మికుని కి అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దోనోజు లక్ష్మణాచారి, మేడికొండ నాగేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు కే లోతు రవి శనగ రాంబాబు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర, నాయకులు ముక్కా సీతారాములు, ఎస్. శివ తదితరులు పాల్గొన్నారు. పెయింటర్ మండల కమిటీ ఎన్నిక.. పెయింటర్స్ యూనియన్(సీఐటీయు) మండల అధ్యక్షులుగా ఎస్. శివ, కార్యదర్శిగా ఎస్. కే. పాషా, ఉపాధ్యక్షులుగా బీ. సుమన్, సహాయ కార్యదర్శిగా సుదర్శన్, కోశాధికారిగా ఈ. ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులుగా పీ. అనంత రాములు, వై. వీరేందర్, దేగల రాంబాబు, వడ్లకొండ సాంబశివరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు

*వైరా, జనవరి12, ప్రభాతవార్త:*





5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు రంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులను శ్రీమాన్ మెటల్ జనరల్ స్టోర్స్ వారు అందించారు. మొదటి బహుమతి రూ.3116లు రాయల కృపారుడు, రెండో బహుమతి రూ.2116లు రంగా సత్యనారా యణ, వాసవి దంపతులు, మూడో బహుమతిని రూ.1516లు తల్లపురెడ్డి కృష్ణారెడ్డి అందించారు. కన్సొలేషన్ బహుమతి మిట్టపల్లి శ్రీనివాసరావు క్లాత్ స్టోర్స్ మిట్టపల్లి జగన్మో హన్‌రావు, లక్ష్మి దంపతులు అందించారు. అనంతరం కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ తెలుగు మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా రంగవల్లికలు నిలుస్తాయని మహిళలు సంక్రాంతి సంబరాన్ని తలపించేలా ముగ్గులు వేశారని సంక్రాంతి సంబరాన్ని తలపించేలా ముగ్గులు వేశారని సంక్రాంతి పండుగ అనగానే రంగులు పతంగులు ముగ్గులు గంగిరెద్దులు గొబ్బెమ్మలు హరిదాసులతో తెలంగాణ సాంప్రదాయ సంస్కృతిని అంగ రంగ వైభవంగా ప్రజలందరూ జరుపుకోవాలని అన్నారు. సంపదకు ఆదిదేవత లక్ష్మీదేవిని తెల్లవారు జామున ప్రతి వీధిలోకి వస్తుందని, ఇంటి ముందు అయితే శుభ్రంగా తుడిచి కల్లాపు జల్లి ముగ్గు వేసి ఉంటుందో ఆ ఇంట్లోకి లక్ష్మీదేవి ప్రవేశిస్తుందని అంటారన్నారు. ఆయురారోగ్యాలతో ధనధాన్యాలతో సుఖ శాంతులతో ఇంటిని నింపుతుందని విశ్వసిస్తారని అన్నారు. అందుకే తెల్లవారుజామున ముగ్గు వేసిన ఇంట్లోకి క్రిమికీటకాలు రావని అంతరించిపోతున్న సంస్కృతి, సాంప్రదాయాలను నేటి మహిళలు యువత ముందుకు తీసుకెళ్లాలనిఅన్నారు. మాదినేని దుర్గాప్రసాద్ , సునీత దంపతుల కుమార్తె హారిక పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. గెలుపొందిన మహిళలకు బహుమతులను మాదినేని సునీత, సాయిబాబా మందిరం చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, కోశాధికారి లగడపాటి బోస్, రంగా సత్యనారాయణ, వాసవి దంపతులు, మిట్టపల్లి జగన్మోహన్‌రావు, లక్ష్మి దంపతులు, రాయల జగదీష్, అన్నపూర్ణ దంపతులు, పుప్పాల అనంతరామయ్య, నల్లమోతు లక్ష్మీనారాయణ, మాదినేని లక్ష్మణరావు బహుమతులను అందించారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# మాజీ సర్పంచ్ చొరవతో జన్యు లోపం తో గల బాధితున్ని ఆదుకున్న మంత్రి పొంగులేటి

## వ్యాక్సిన్ ఇచ్చేలా మంత్రి ఆదేశాలు



*కారేపల్లి జనవరి 12 ప్రభాతవార్త*

జెనెటిక్ జన్యు లోపం వ్యాధితో బాధపడుతున్న హర్షవర్ధన్ ప్రతి నెల (3_బ్రి ౖ.5)ఇవ్వాల్సిన పరిస్థితి ఉన్న క్రమంలో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా బాధిత కుటుంబం సింగరేణి మండలం మాదారం మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ ను ఆశ్రయించారు. కాగా బాధితుడు సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే వ్యాక్సిన్ ఇచ్చేలా మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే భద్రాది కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన ధరావత్ వెంకన్న కుమారుడు గత ఐదు సంవత్సరాలుగా జెన్యూలోపంలో ఇబ్బందులు పడుతున్నారు .హర్షవర్ధన్ బతకాలంటే ।జు।బి 0.5 ఇంజక్షన్ నెలలో మూడు ఇంజక్షన్స్ చేయవలసి ఉంటుంది. ఒక ఇంజక్షన్ ధర 7000 అటువంటి మూడు ఇంజక్షన్ 21 000 ప్రతినెల ఇవ్వాల్సిన అవసరం ఉంది . కుటుంబ ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో గత మూడు సంవత్సరాల క్రితం ఇదే వ్యాధితో కూతురు చనిపోయిన ఘటన మరువక ముందే మరల కుమారుడికి అదే వ్యాధి రావడం కుటుంబ సభ్యులలో ఆందోళన చేకూరింది. ఇటువంటి నేపథ్యంలో బాధిత కుటుంబం మాదారం మాజీ సర్పంచ్ నరేష్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లిన వెంటనే తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు నల్గొండ ప్రధాన ఆసుపత్రికి డీఎంహెచ్ శ్రీనివాస రావు గారితో మాట్లాడి తక్షణమే జీవితాంతం ఉచిత వ్యాక్సిన్ ఇచ్చేలా ఆదేశించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి హర్షవర్ధన్ కుటుంబ సభ్యులంతా కృతజ్ఞతలు తెలిపారు.

# బాధితులకు అండగా సీఎం సహాయనిధి

*కారేపల్లి, జనవరి12 ప్రభాతవార్త*



:బాధితులు అండగా సీఎం సహాయనిధి ఉంటుందని చీమల పాడు కాంగ్రెస్ నాయకు డు మాలోత్ బావ్ సింగ్ అన్నారు. మండల పరిధిలోని బాజుమ ల్లాయి గూడెం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామదాసు నాయక్ చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావ్ సింగ్ మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితుల రీత్యా ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైన బాధితులకు సహాయం చేసేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులు అందజేయడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక శ్రద్ధతో సింగరేణి మండలంలో లబ్ధిదారులందరికీ త్వరితగతిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందుతున్నాయి అన్నారు. ప్రత్యేకంగా క్యాంపు కార్యాలయంలో సిబ్బందిని ఏర్పాటు చేయించి ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి సహాయనిది దరఖాస్తులను ఆన్లైన్ చేయడం, వాటి యొక్క స్థితిగతులను నిరంతరం పర్యవేక్షించి చెక్కులను తొందరగా అందే విధంగా చర్యలు చేపట్టారన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే రాందాస్ నాయక్ నాయకత్వంలో మండలం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్, సింగరేణి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల ఆఖరికల్లా గిరిజన సొసైటీ ఎన్నిక జరపండి

## డిసిఓనిఆదేశించిన మంత్రి తుమ్మ ల

*సత్తుపల్లి జనవరి 11 ప్రభాతవార్త*

గిరిజనులు సాగు చేసుకొని జీవించడానికి పూర్వం ప్రభుత్వం సొసైటీ పేరుతో దాదాపు 125 ఎకరాలు భూమిని గిరిజనులకు ఇవ్వటం జరిగిందని అట్టి భూమి సాగు చేసుకోవటానికి గిరిజనులకి సొసైటీ ఎన్నికలు ఈ నెలాఖల్లోగా జరిపించాలని జిల్లా డిసిఓ గంగాధర్ను రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశించారు. సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన గిరిజనులకు పూర్వం ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు గిరిజన సొసైటీ పేరుతో 125 ఎకరాల ప్రభుత్వ భూమి 50 మంది గిరిజనులకు ప్రభుత్వం అందజేయడం జరిగిందని పెద్ద పెద్ద చెట్లు తుప్పలతో ఉండటంతో కవులు పేరుతో ఇతరులకు ఇచ్చే అట్టి భూమిని సాగు చేస్తున్నారు. ఇతరులకు కౌలుకు ఇవ్వకుండా గిరిజనుల ఎన్నిక జరిపించి స్వయంగా గిరిజనులే



చేసుకునేటట్లు చర్యలు తీసుకోవాలని డి సి ఓ గంగాధర్ను మంత్రి తుమ్మల ఆదేశించారు. గిరిజనుల సొసైటీ ఎన్నిక కూడా పాత సొసైటీలోని కుటుంబ సభ్యుల్ని తీసుకొని తిరిగి ఎన్నిక చేసి వారికి వచ్చినటువంటి భూమిని వారే స్వయంగా సాగు చేసుకుని వివిధ రకాల పంటలు వేసుకొని విధంగా అధికారులు చూడాలని మంత్రి తుమ్మల కోరారు. ఈ ప్రాంతంలో అధిక డిమాండ్ ఉన్నటువంటి పంట పామాయిల్ చేసుకునే విధంగా డిసిఓ గిరిజనులను ప్రోత్సహించాలని మంత్రి తుమ్మల కోరారు. మంత్రి తుమ్మల సూచన మేరకు గిరిజన సొసైటీ ఎన్నికను నిర్వహిస్తామని డి సి ఓ గంగాధర్ మంత్రి తుమ్మలకు హామీ ఇచ్చారు. పూర్వం ప్రభుత్వం వీరికిసొసైటీ పేరుతో ఇచ్చినటువంటి భూమిని అతి తక్కువ కౌలుతో తీసుకొని భూమి లో కవులు దారులు వ్యవసాయ బోర్లు వేసుకొని మొక్క జొన్న చెరుకు వేరుశనగ తదితర పంటల వేసుకొని గిరిజనుల మధ్య ఎన్నిక లేకపోయేటప్పటికి గొడవలు కి కారుకులయ్యారు. ఇటీవల ఈ సొసైటీ భూములు దగ్గర గిరిజనులు రెండు వర్గాలుగా తయారై ఘర్షణ వాతావరణం ఆ ప్రాంతంలో నెలకొనడంతో సత్తుపల్లి సిఐటి కిరణ్ ఆధ్వర్యంలో ఇరువర్గాల వారికి సర్ది చెప్పి గొడవ జరగకుండా చర్యలు తీసుకున్నారు. వివాదం కాస్త మంత్రి తుమ్మల దృష్టికి వెళ్లడంతో గిరిజన వర్గాల మధ్య గొడవలు లేకుండా ప్రభుత్వం సొసైటీకి ఇచ్చిన భూమిని వారే చేసుకునేటట్లు గిరిజనులకి ఐక్యంగా ఉంటే విధంగా ఎన్నిక జరిపించమని ఖమ్మం డిసిఓకి మంత్రి తుమ్మల సూచించడం జరిగింది. మంత్రి తుమ్మల జోక్యంతో గిరిజనుల మధ్య నెలకొన్న ఈ వివాదం ఇక తెరపడనుంది.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## అప్పారావుకు ఐకాన్ పురస్కార్ అవార్డు ప్రధానం

*సత్తుపల్లి జనవరి 11 ప్రభాతవార్త*



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాచారంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న లయన్ చల్లగుళ్ళ అప్పారావు కి స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం అవార్డు లభించింది. ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న చల్లగుళ్ల అప్పారావు స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కా స్టార్ అవార్డు శనివారం హైదరాబాద్ త్యాగరాయ గాన సభ వేదిక గా జరిగిన కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక ఈ పురస్కారాన్ని అందచేసింది .ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాలలో సేవలందిస్తున్నవారికి ఈ పురస్కారాన్ని అందచేసారు ఈ సందర్భంగా డాక్టర్ శాంతి కృష్ణ మాట్లాడుతూ స్వామిజీ ఆదర్శాలయిన త్యాగముసేవ,మానవ సేవే మాధవసేవ వ్యక్తి నిర్మాణ విద్య,భారతీయ సంస్కృతి పరిరక్షణ తో పాటు సర్వ మత సమానత్వం,అన్నివర్గాలకు ఉచిత గుణాత్మక విద్య,యోగ సాధన మొదలయిన విషయాలను నేటి యువత అవగాహన చేసుకొని తమ జీవితాలలో అనుసరించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య అధ్యక్షత వహించారు. సరస్వతి మాత ఉపాసకులు దైవజ్ఞ శర్మ గారు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు ముఖ్య అతిథులుగా సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు కన్నెగంటి వెంకటరమణ,ప్రఖ్యాత చిత్ర కళాకారుడు డాక్టర్ మండలి లక్ష్మణ బాబు,తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘ సభ్యులు డాక్టర్ పొడిచెట్టి విష్ణు వర్ధన్,తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక చైర్మెన్ పోలోజు రాజకుమార్ పురస్కార గ్రహీతలు పాల్గొన్నారు.

## ఏఐసీసీ నేత ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు




*సత్తుపల్లి జనవరి 11 ప్రభాతవార్త*

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, వయనాడు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జరిగిన ఈ జన్మదినం వేడుకలు కేక్ కట్ చేసి ప్రియాంక గాంధీకి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరఫున ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు గాదే చెన్నారావు డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు దొడ్డ శ్రీనివాసరావు పింగళి శామ్యూల్ కంటే నాగలక్ష్మి మందపాటి పద్మావతి జ్యోతి కమల్ పాషా తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## రెండో సారి బిజేపి మండల అధ్యక్షులుగా బొర్రా నరసింహారావు

*పెనుబల్లి, జనవరి 12, ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సంస్థాగతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జాతీయ, రాష్ట్ర, జిల్లా మండలాధ్యక్షులు నియామకం చేస్తూ ఉంటుంది. దానిలో భాగంగా పెనుబల్లి మండల బిజేపి అధ్యక్షులుగా రెండోసారి బొర్రా నరసింహారావును తిరిగి నియామకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండోసారి తన మీద నమ్మకంతో, విశ్వాసంతో తిరిగి నియమించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్, పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్రాలతో పాటు జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూధన్‌రావు, నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజులకు ఆయన ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.



## తల్లాడలో ప్రియాంకగాంధి జన్మదిన వేడుకలు



*తల్లాడ, జనవరి 12, ప్రభాతవార్త*

ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంకగాంధి జన్మదిన వేడుకలు తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే రాగమయి ఆదేశాల మేరకు వాలీబాల్ క్రీడా మైదానంలో మండల పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ కేక్ కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా దేశానికి రాహుల్ కుటుంబం చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దగ్గుల రఘుపతిరెడ్డి, కటికి కిరణ్‌కుమార్, మూకర ప్రసాద్, తాళ్ళ వెంకటేశ్వర్లు, పెరిక శ్రీను, మొక్కా కృష్ణార్జునరావు పాల్గొన్నారు.

## తుమ్మల తనయుడు బిల్లుపాడు పర్యటన



*తల్లాడ, జనవరి 12, ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ బిల్లుపాడు గ్రామాన్ని సందర్శించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహ భూమి పూజకు మంత్రి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. దీంతో జక్కంపూడి తనయుడు కిషోర్‌ను ఆయన ఇంటికి వెళ్ళి కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, తూము వీరభద్రరావు, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, అనుమోలు బుద్ధిసాగర్, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, సామినేని రామప్పారావు, దీవెల సతీష్, అలీబాబా, కటికి కిరణ్‌కుమార్, మారెళ్ళ మల్లిఖార్జున్, గణేశుల రవి, పైడిపల్లి రవి, మర్సకట్ల బాబూరావు, పోట్రు శరత్, డాక్టర్ రామకృష్ణ, దిరిశాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గీతా మందిరంలో ఘనంగా ఎదుర్కోలు ఉత్సవం



*సత్తుపల్లి జనవరి 11 ప్రభాతవా ర్త*

సత్తుపల్లి పట్టణంలోని ప్రధాన రహదారి పక్కనే ఏం చేసి ఉన్నశ్రీ గీతా మందిరంలో ఆదివారం ఎదుర్కోలు ఉత్సవం అత్యంత వైభవంగా ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం వద్ద నుండి గోదాఅమ్మవారికి సారెను మేలతాళాల మధ్య భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనగా ఊరేగింపుగా గీతా మందిరం వరకు తీసుకెళ్లడం జరిగింది. ఆదివారం రాత్రి కన్నుల పండుగ జరిగిన ఈ కార్యక్రమానికి ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొత్తూరు రాజేశ్వరరావు ఆలయ కమిటీ ప్రముఖులు భక్తులకు ఏ విధమైనటువంటి అసౌకర్యాలు కలక్కుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సత్యవతి, పుష్పవతి,శారద, లక్ష్మీ, రత్నకుమారి,విజయ,ఝాన్సీ రాణి, తదితరులు తోపాటు భక్తులు హాజరైన వారిలో ఉన్నారు.

# ఉచిత నెలనెలా వైద్య శిబిరం విజయవంతం





**నేలకొండపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:**

అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ (సిపిఎం కార్యాలయం) నందు ఉచితంగా నిర్వహించిన 25వ నెలనెలా వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో దాదాపు 192 మంది రోగులకు వైద్యులు వైద్య సేవలు అందించారు. ఇందులో 115 మందికి బిపి, షుగర్, జనరల్ వైద్య సేవలు అందించారు. 24మందికి చెవి,ముక్కు,గొంతు సంభందిత వైద్య సేవలను అందించారు. అలాగే, 53మందికి శరత్ మాక్సి విజన్ వారిచే కంటి వైద్య పరీక్షలు చేసారు. ఈ వైద్య శిభిరంలో గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ ఎండి, డిఎం డాక్టర్ సి.భారవి, ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు, చెవి,ముక్కు,గొంతు వైద్య నిపుణులు డాక్టర్ గుడిపూడి రాజేష్ రోగులకు వైద్య సేవలు అందించారు. అలాగే, బిపి, షుగర్ రోగులకు వంద రూపాయలకే నెలకు సరిపడా మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలను అందించేందుకు గాను ఉచిత వైద్య శిభిరాలను విస్తృతంగా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి విశేషంగా స్పందన లభించిందని ఆయన చెప్పారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింతగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల నెలా వైద్య శిభిరంను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరంను విజయవంతం చేసిన వైద్యులు, గ్రామీణ వైద్యుల సంఘం ప్రతినిధులతో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, ఎస్‌కే.తానీషా, వసుంధర ఒకేషనల్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఈగ అనీల్‌కుమార్, విద్యార్ధులు రోగులకు ఇతరత్రా వైద్య సేవలతో పాటు మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, సభ్యులు దండా సూర్యనారాయణ, చెరువు నర్సింహారావు, ఎస్‌కే. జమాల్‌పాషా, షేక్.అబ్దుల్‌రహీం, కొంగర నారాయణరావు, వల్లంచెట్ల భాస్కరరావు, మంకెనపల్లి నర్సింహారావు, ఎస్‌కే.అబ్దుల్, డి.నాగేశ్వరరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, సామాల మల్లిఖార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కాపాడుతున్న ప్రభుత్వం



**నేలకొండపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:**

ఉపాధ్యాయుల ఆత్మగౌరవంను కాపాడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం అందిస్తోందని ఆయన చెప్పారు. ఆదివారం ఖమ్మం నందు పిఆర్‌టియు టిఎస్ జిల్లా క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర నాయకులు పోట్ల నాగేశ్వరరావు, దుబాకుల శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు కొమ్మినేని అనీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ముత్తినేని సురేష్, రాష్ట్ర కార్యదర్శి ఎస్‌కే.కుదుస్, జి.కృష్ణారావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బి.వీరేంద్రనాయక్, ఉపాధ్యక్షులు ఎస్‌కే.సోందు, మహబూబాబాద్ జిల్లా నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్పూర్తిదాయకం స్వామివివేకానందుడు

**కూసుమంచి, జనవరి 12 (ప్రభాతవార్త) :**



ఇనుప కండరాలు, ఉక్కునరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత దేశానికి ఆవసరమని తన బోధనలతో యువతలో స్పూర్తిని నింపిన మహోన్నతమైన వ్యక్తి స్వామివివేకానందుడు అని బీజేపీ జిల్లా నాయకుడు గుండా ఉపేందర్‌రెడ్డి అన్నారు. కూసుమంచి మండలకేంద్రంలోని గ్రంథాలయంలో ఆదివారం వివేకానందుని జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధైర్యం, ఆత్మవిశ్వాసంతో సాధించలేనిది ఏమీలేదని చాటిన వ్యక్తి వివేకానందుడుఅని అన్నారు. యువతలో దేశభక్తిని నింపి ఆత్మస్థైర్యాన్ని నింపి దేశభవిష్యత్తును మార్చే శక్తి యువతకే ఉందని చాటి చెప్పారని అన్నారు. యువత వివేకానందున్ని ఆదర్శంగా తీసుకోవాలని ఉపేందర్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో గుండా విజయ్‌పాల్‌రెడ్డి, పిట్టల వేణు, సామాజిక సేవకులు, రైల్వే ఉద్యోగి దాసోజు ఠాగూర్, స్థానికులు గోవింద వెంకట్, కొక్కిరేణి నరేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగయువత ఠాగూర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



**కూసుమంచి, జనవరి 12 (ప్రభాతవార్త) :**

నిరుద్యోగ యువత ఠాగూర్‌ను ఆదర్శంగాతీసుకోవాలని కూసుమంచి మండల నివాసి, బీజేపీ జిల్లానాయకుడు గుండా ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కూసుమంచి మండలకేంద్రంలోని గ్రంథాలయంలో ఠాగూర్‌కు ఘనసన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నతవిద్య అభ్యసించి, కేంద్ర ప్రభుత్వ సంస్థ దక్షణమధ్య రైల్వేలో సూపరింటెండెంట్‌గా ఉద్యోగం సాధించి కూసుమంచికి పేరు,ప్రఖ్యాతులు తీసుకువచ్చిన దాసోజు రవీంద్రనాథ్ ఠాగూర్‌ను నిరుద్యోగ యువత ఆదర్శంగా తీసుకుని చదివి ఉద్యోగం సాధించాలని కోరారు. ఆదివారం స్వామి వివేకానంద జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఠాగూర్‌ను సన్మానించుకోవడం గర్వకారణంగా ఉందని గ్రంథాలయంలోని విద్యార్థులనుద్దేశించి ఆయన అన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించిన ఠాగూర్ కష్టనష్టాలకు ఓర్చి స్వయంకృషితో ఉద్యోగం సాధించారని కొనియాడారు. తాను ఇప్పటికే ఎంతోమంది గురుకుల, నవోదయ విద్యార్థులకు పోటీ పరీక్షల శిక్షణ అందించి సహాయసహకారాలు అందించడం అభినందించదగ్గ విషయమన్నారు. గ్రంథాలయంలో కూడా పోటీపరీక్షల నిమిత్తం ఎన్నో పుస్తకాలు కొని అందించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గోవింద వెంకట్, కొక్కిరేణి నరేష్, విక్రమ్, గుండా విజయ్‌పాల్‌రెడ్డి, పిట్టల వేణు, అర్వపల్లి ఉపేందర్, పాల్గొన్నారు.






నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## నేటి యువతకు స్వామి వివేకానంద ఆదర్శం



**నేలకొండపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:**

భారతదేశ జౌన్నత్యాన్ని దశదిశలా చాటి చెప్పిన స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శమని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. స్వామి వివేకానందను యువత స్పూర్తిగా తీసుకోవాలని ఆయన చెప్పారు. జాతీయ యువజన దినోత్సవంలో భాగంగా ఆదివారం నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నె కృష్ణారావు, మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, మండల బిజేపి నాయకులు కందరబోయిన గోపి, ఎలిగేటి నర్సింహారావు, గుండెపోగు క్రాంతి, కంటు లక్ష్మీనారాయణ, ఎలిగేటి వెంకటేష్ , పులిమి వెంకటరెడ్డి, మన్నె రాధాకృష్ణ, రాపల్లి కొండలరావు, కొండా హర్ష, అర్చక సంఘం అధ్యక్షులు పురాణం దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలి

**నేలకొండపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:**



రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు రచ్చ నర్సింహారావు డిమాండ్ చేసారు. గత 42 రెండు రోజులుగా డిల్లీ సరిహద్దులలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఆమరణదీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగత్‌సింగ్ దాలేవాల్‌లు ప్రాణాలు కాపాడాలని ఆయన చెప్పారు. చెన్నారం, అమ్మగూడెం గ్రామాలలో ఆదివారం తెలంగాణ రైతు సంఘం సభ్యత్వ నమోదు కోసం ఆయన ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమంను చేపట్టారు. ఈ కార్యక్రమంలో అడపాల రమణ, వాసంశెట్టి నరసయ్య, వాసంశెట్టి నాగేశ్వరరావు, కొవ్వూరి శ్యామ్, ఎస్‌కే.జాని, కుమ్మరి నాగేశ్వరరావు, సిహెచ్.నాగేశ్వరరావు, టి.రవి, కే.వెంకన్న, బి.రవి, రవీందర్, అడపాల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో ఘనంగా వివేకానంద జయంతి

**కామేపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:**

భిన్నత్వంలో ఏకత్వంగా విలసిల్లుతున్న మన దేశ ఖ్యాతిని వివేకానందుడు ప్రపంచదేశాల్లో చాటి చెప్పారని కామేపల్లి గీతాంజలి స్కూల్ కరెస్పాండెంట్ అమిరినేని దయానంద్ అన్నారు.కామేపల్లి మండల బిజెపి అధ్యక్షులు జర్పల రామారావు ఆధ్వర్యంలో 162వ,వివేకానంద జయంతిని ఆదివారంఘనంగా నిర్వహించారు. దయానంద్ మాట్లాడుతూ. మనదేశంలో మహిళను గౌరవించే విధానాన్ని ప్రపంచ దేశాలలో కొనియాడారని అన్నారు.చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలనీ యువత వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు భాగం రంగారావు, జిల్లా నాయకులు భూక్యా శ్రీను నాయక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పోలూరి రామచంద్రయ్య, జాలే శ్రీను యాదవ్, రాయల రమణయ్య, భాగం వెంకటయ్య, కొమ్మినేని భద్రయ్య, దీవెల నర్సింహారావు,కాపర్తి వెంకటాచారి,రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య పాల్గొన్నారు.

# మనోహరంగా రాపత్తు ఉత్సవం

-స్వామి వారి సేవలో తరలించిన

డా.జీ.వీ.వీ.సుదర్శన్‌రావు,

జయభారతి దంపతులు

-దర్శించి పులకరించిన

అశేష భక్తజనం

-ఆకట్టుకున్న సాంస్కృతిక

కార్యక్రమాలు







*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాశది అధ్యయనోత్సవాలలో భాగంగా ఈ నెల 10వ తేదీ నుంచి శ్రీనమ్మాళ్వారుల పరమపదోత్సవాలు (రాపత్తు ఉత్సవాలు) అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ తరుణంలో మూడవ రోజున ఆదివారం శ్రీరామదూత మండపం (శ్రీఅభయాంజనేయస్వామి వారి ఆలయం) నందు పట్టణంలోని జయభారతి మల్టీస్పెషాలిటీ హస్పిటల్, రవీంద్రక్లాత్ స్టోర్‌ల నేతృత్వ ంలో మనోహరంగా సాగింది. అభయాంజనేయస్వామి వారి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్, ప్రముఖ వైద్యులు డా. జీ. వీ. వీ. సుదర్శన్ రావు, డా. జయభారతి దంపతులు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి గుజ్జా సుదర్శన్, దేవాలయ అర్చకుడు ఎస్. బీ. రవికిరణ్ ఆచార్యులు ప్రత్యేక ఏర్పాట్లను గావించారు. భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు దంపతులు ముఖ్య అతిధులుగా హాజరాయ్యరు. ఆదివారం సాయంత్రం శ్రీస్వామి వారు హనుమాద్ వాహనంపై ఆశీనులు అయ్యి భక్తులు కోలాటాల, వేదపండితుల మంత్రోచ్చరణలు, శ్రీరామ జయరామ జయజయరామ అనే నామస్మరణను జపిస్తున్న భక్తుల నడుమ ఊరేగింపుగా శ్రీరామదూత మండపానికి తీసుకుని వచ్చారు. దేవస్థానం నుంచి పయనమైన హనుమద్ వాహనాన్ని డా. సుదర్శన్‌రావు, జయభారతి దంపతులు, ధనికొండ శ్రీనివాసరావు, మణిమాధవి దంపతులు, ముగ్గుళ్ల రవీంద్ర, డీ.విజయగోపాల్‌లు తమ భూజాలపై మోసుకుని వచ్చి స్వామి సేవలో తరించారు. దేవస్థానంలో ఆశీనులు అయిన స్వామి వారికి భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అర్చక స్వాములు అమరవాది గోపాలకృష్ణమాచార్యులు, అమరవాది శ్రీకాంత్ ఆచార్యులు పూజా క్రతువులను నిర్వహించారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అమిరపు కోదండరామ్ అనే కళాకారుడు "భక్తుడు – భగవంతుడు " అనే అంశంపై ప్రవచనం నిర్వహించారు. ఈ ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. రాపత్తు ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కాగా సోమవారం తాతగుడి సెంటర్‌లోని గోవింద మండపం వద్ద రాపత్తు ఉత్సవం జరగనుంది.

# భూ వివాదాల పరిష్కారానికి కృషి

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు

వివాదాల పరిష్కారానికి చర్యలు

ప్రభుత్వ భూములలో మైనింగ్ పట్ల

నివేదిక అందించాలి

నూతన చట్టానికి రూపొందించే

రూల్స్ పై సలహాలు అందించాలి

భూ వివాదాలపై రెవెన్యూ

అధికారులతో సమీక్షించిన

మంత్రి పొంగులేటి



*ఖమ్మం బ్యూరో జనవరి 12, ప్రభాత వార్త :*
రెవెన్యూ, అటవీ భూ వివాదాల పరిష్కారానికి కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి, ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ లోని తన నివాసంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో రెవెన్యూ , అటవీభూములలో ఉన్న సమస్యల పరిష్కారం, రెవెన్యూ ప్రైవేట్ వ్యక్తుల మధ్య ఉన్న భూ వివాదాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్మెంట్ పట్టాలలో గత 40 సంవత్సరాలుగా క్షేత్ర స్థాయిలో రైతులు సాగు చేస్తున్నారని, రైతులకు ఉన్న భూ సమస్యలు రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పని చేసి పరిష్కరించాలని అన్నారు. భూముల సర్వే కోసం అవసరమైతే అధునాతన సామాగ్రిని సైతం అందుబాటులోకి తెస్తామని మంత్రి అన్నారు. జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో ఒక గ్రామాన్ని ముందస్తుగా పైలెట్ క్రింద ఎంపిక చేసుకుని అక్కడ రెవెన్యూ, అటవీ సమస్యల భూ వివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మంత్రి అన్నారు. అటవీ భూములకు సంబంధించి సరిహద్దు వద్ద అధునాతన పరికరాలతో సర్వే చేపట్టి పక్కాగా నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో 15 సర్వే నెంబర్ లలో 1500 ఎకరాలు రెవెన్యూ, అటవీ భూముల బౌండరీ సమస్య ఉందని, దీనిని సర్వే ద్వారా పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ముందుగా ఒకే దగ్గర ఉన్న సర్వే నెంబర్ లలో సర్వే చేయాలని అన్నారు. విదేశాలలో ఉన్న వ్యక్తులు కూడా తమకు భూమి ఉందని చెబుతున్నారని, అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి భూములు ఎవరి దగ్గర ఉన్నాయి వంటి వివరాలను పక్కాగా సేకరించాలని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూముల ఆక్రమణలపై నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలో మైనింగ్ క్వారి కోసం రెవెన్యూ భూములు ఎక్కడ కేటాయించారు, ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం వంటి అంశాలపై నివేదిక పరిశీలించాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు. అధికారికంగా ఇచ్చిన మైనింగ్ అనుమతుల కంటే క్షేత్ర స్థాయిలో అదనంగా అక్రమంగా నడుస్తున్నాయని, వీటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని, క్వారీల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం నష్టపరిచే వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో లీజు సమయం ముగిసిన ప్రభుత్వ భూములలో మైనింగ్ క్వారీలు మూసివేసి పనికి వచ్చే భూముల వివరాలతో కలెక్టర్ కు నివేదిక అందించాలని, అక్కడ పేదలకు ఇండ్ల నిర్మాణం లేదా సదరు భూములను ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా ప్రణాళికలను రూపొందిస్తామని మంత్రి తెలిపారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో దాదాపు లక్షన్నర ఎకరాల అటవీ భూమి ఉందని, వీటిలో కొన్ని సర్వేల్లో సమస్యలు ఉన్నాయని తెలుపుతూ ప్రాంతాలవారీగా, సర్వే వారీగా ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఆర్డీవో లు, నరసింహారావు, రాజేందర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సరిహద్దుల్లో

# టాస్క్ ఫోర్స్ బృందాలు

కోడిపందాల స్థావరాలపై డేగ కన్ను

పసి కట్టడానికి మూడు డ్రోన్ కెమెరాలు

జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరిక

*క్రైమ్ ఖమ్మం జనవరి 12 ప్రభాతవార్త :*



సంక్రాంతి పండగ వచ్చిందంటే కోడిపందాల సంబరాలు ఇది ప్రతి ఏట ఆనవాయితీగా జరుగుతుంది ఒకవైపు పోలీసులు కట్టడి చేద్దామంటే మరోవైపు పందెం రాయుళ్లు కోడిపుంజుల పందాల వేటలో నిమగ్నం అవుతుంటారు ఇది పూర్వీకుల నుంచి ఆనవాయితీగావస్తుంది ఒకవైపు శాంతియుత వరణములో ఎలాంటి అల్లర్లు జరకకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు శాఖ మీద ఆధారపడి ఉంటుంది మరోవైపు పోలీస్ శాఖ దృష్టికోడిపందాల మీదనే కేంద్రీకృతమై ఉంటుంది సరదాగా ఆడిన పందెం కాసిన ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఇవి ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే అయినా పందెం వేయకుండా ఉంటారంటే ముమ్మాటికి ఉండరు ఆగుతారా అంటే ఆగరు ఇది పోలీస్ శాఖకు కోడిపందాలు నిర్వహించే వారి మధ్య స్నేహపూర్వకం కా వచ్చు చట్టానికి విరుద్ధం కావచ్చు మొత్తం మీద వేట వేయకుండా పోలీసులు ఆట ఆడుకోవాలని నిఘాను నియంత్రణ చేశారు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదివారం ఈ మేరకు కీలక హెచ్చరికలు చేశారు ఖమ్మం జిల్లా సరిహద్దుల్లో ముమ్మరంగా టాస్క్ ఫోర్స్ బృందాలు నియమించారు ఇప్పటికే కోడిపందాలను నియంత్రించడానికి గ్రామ డివిజన్ మండల స్థాయిలో బృందాలను ఏర్పాటు చేశారు మరోవైపు వరుసగా సంక్రాంతి భోగి పండగ కనుమ రోజులను దృష్టిలో పెట్టుకొని కోడిపందాలు నిరోధించడానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించి శ్రీకారం చుట్టారు కోడిపందాలను పసిగట్టడానికి ఏర్పాటు చేశారు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నప్పటికీ ఇప్పటికే ఒక విడతగా రెక్కీ నిర్వహించి కట్టడం చేశారు మామిడి కొబ్బరి తోటల్లో సైతం గెస్ట్ హౌస్ లో డ్రోంట్ కెమెరాలు పెట్టారు వీటితో పాటు బెట్టింగ్ పేకాట శిబిరాలపై కూడా దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు ఎవరైనా ఆడిన ప్రోత్సహించడం పందెం కఠిన జూదాన్ని సమూలంగా నియంత్రించడానికి పకడ్బందీ వ్యూహాన్ని రూపొందించారు ఇదిలా ఉండదు గత ఏడాది కోడిపందాలు నిర్వహించిన వారిని కత్తులు కట్టేవారిని గుర్తించిన బైండోవర్ కేసులు నమోదు చేశారు పేర్కొన్నారు కోడిపందాల నిర్వహణ నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు ఆహ్వాన కల్పిస్తున్నామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు స్పష్టం చేశారు


సబ్‌ఎడిటర్లు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు అనుభవం కలిగిన
సబ్‌ఎడిటర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

వార్త
సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# రంగవల్లుల శోభతో మధిర పట్టణం

## సంక్రాంతి సంబరాల్లో రంగవల్లుల పోటీలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రోత్సహించిన ..మల్లు నందిని సందడి చేసిన సినీ తారలు

*మధిర జనవరి 12 ప్రభాతవార్త*

సంక్రాంతి పండుగ శోభ వాతావరణం మధిర నియోజకవర్గం లో గ్రామ గ్రామాన వెల్లి విరుస్తోంది. పాడిపంటలతో రైతాంగ లోగిల్లు ఆనందం తో ఉండగా కొత్త అల్లుళ్ల కోడళ్ళు బంధువులు స్నేహితులు గ్రామాలకు చేరుకుంటుండడంతో పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది. సంక్రాంతి అంటేనే సరదాలు ఈ క్రమంలో ప్రకృతి తల్లి ని మరిపించేలా చిన్నారి తల్లులు చిట్టి చెల్లెలు







అమ్మలు ఇంటిల్లిపాది ఇంటి ముందు రంగవల్లులతో తెల్లవారుజామున చేసే సందడి తో ప్రారంభమయ్యే వేడుకలు నాలుగు రోజుల పాటు కనువిందు చేయనున్నాయి. ఎక్కువగా ఆంధ్ర ప్రాంతంలో ఈ పండుగను ప్రాశస్యం తో రంగవల్లులు భోగి మంటలు, కోడి పందాలు ఎడ్ల పందాలు ఆటపాటలు కోలాటాలు వీటన్నింటికి తోడు పిండి వంటలు రుచులు వీటితోపాటు సాంప్రదాయ కళల ప్రదర్శనలు బసవన్నల రాక వీటన్నింటినీ ఆస్వాదించేందుకు పల్లె లకు పరుగుపెట్టే పరిస్థితి. ఇటు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు, అటు ఆంధ్ర ప్రాంత సంక్రాంతి సంబరాలను ఆస్వాదించేందుకు మధిర ప్రాంత ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే పరిస్థితి రానే వచ్చింది. కళలకు కాణాచిగా కళాకారులకు పుట్టినిల్లుగా భాసిల్లుతున్న మదిర ప్రాంతంలో పునికి తెచ్చుకున్న సంక్రాంతి సంబరాలు దశాబ్దాల కాలంగా మిన్నగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో ఆదివారం మధిర పట్టణంలో నలు దిశల్లో రంగవల్లుల పోటీలను నిర్వహించడం జరుగుతుంది. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని శ్రీకృష్ణ మందిరం ఆలయ కమిటీ అధ్యక్షుడు గొండెల సూర్య ప్రకాష్ రావు, నిర్వాహకులు కర్లపూడి వాసు ఆధ్వర్యంలో, గడిచిన 25 ఏళ్లుగా పళ్ళపోతు ప్రసాదరావు ఆధ్వర్యంలో పట్టణంలోని మధిర సేవ సమితి ద్వారా నిర్వహించిన ముగ్గుల పోటీలకు, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లాది వాసు సవిత దంపతుల ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి సినీ రంగానికి చెందిన సినీ యాక్టర్ కమెడియన్ శ్రీనివాసరెడ్డి, రజిని, తదితరులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని స్థానిక ప్రజలతో సంబరాలను పంచుకున్నారు. సోమవారం భోగిమంటలతో ప్రారంభమయ్యే సంక్రాంతి వేడుకలకు ఈ ఏడాది మధిర నియోజకవర్గంలో గ్రామాల్లో పలు కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరం చేశారు. సరిహద్దు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని గ్రామాలలో కోడి పందాలు పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా సంక్రాంతి పర్వదినాన్ని నియోజకవర్గ ప్రజలతో జరుపుకునేందుకు డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సోమవారం మంగళవారం మధిరలో పలు కార్యక్రమాలతో బిజీబిజీగా గడపనున్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే సం ద్ర

*సత్తుపల్లి జనవరి 11 ప్రభాత వా ర్త*



సత్తుపల్లి మున్సిపల్ ఛైర్మన్ కుసం పూడి మహేష్ స్వయంగా ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆవిష్కరించారు. బి ఆర్ ఎస్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామాల్లో అత్యధిక పంచాయతీలను టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకునే విధంగా ఆయా గ్రామాల చెందిన నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని సండ్ర ఈసందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కు సంపుడి మహేష్ మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వర రావు బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్ టౌన్ పార్టీ అధ్యక్షులు ఎస్కే రఫీ ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

## శ్రీనివాసరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సం ద్ర



*సత్తుపల్లి జనవరి 11 ప్రభాతవా ర్త*

సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కనుమత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స అనంతరం ఇంటికి సురక్షితంగా చేరుకున్నాడు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం రేజర్లలోని ఆయన స్వగృహానికి వెల్లి శ్రీనివాస్ రెడ్డి నీ పరామర్శించి ఆరోగ్య విషయాలు గురించి అడిగి తెలుసుకుని ఆయనకు ధైర్యం చెప్పారు. ఆయన అంట మాజీ జెడ్పిటిసి కోసం పూడి రామారావు స్థానిక పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్సు...రెండు లారీలు ఢీ...ఇద్దరు డ్రైవర్లకు గాయాలు..





*కొణిజర్ల జనవరి 12 ప్రభాత వార్త :*

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం మండల కేంద్రమైన కొనిజర్ల లోని సాగర్ కాలువ సమీపంలో బస్సు రెండు లారీలు ఢీకొన్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లకు గాయాలు కాగా బస్సు ముందు వెనక నుజ్జు నుజ్జు కాగా లారీలు కూడముందు భాగం బాగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎటువంటి ప్రాణహాని జరగకపోవడంతో ఊపిరి పీల్చుకొని బయటపడ్డారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. పోలీస్ కథనం ప్రకారం కొనిజర్ల సాగర్ కాలువ సమీపంలో హైదరాబాదు నుండి ఒరిస్సా వైపు వెళ్తున్న బస్సు నుఖమ్మం వైపు నుండి వైరా వైపు వెళ్తున్న లారీ బస్సు ను ఢీ కొట్టింది. వెనక భాగంలో మరో లారీ వైజాగ్ నుండి హైదరాబాదు వెళ్తూ గూడ్స్ లారీని వెనక నుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో బస్సు ముందు వెనక భాగం తీవ్రంగా నుజ్జునుజ్ అయింది. బస్సు లో సుమారు 60 మంది వరకు ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో కొందరు ప్రయాణికులకు స్వల్ప గాయాలు కావడంతో సురక్షితంగా బయటపడ్డారు. క్యాబిన్లో విరుక్కున్న డ్రైవర్లను స్థానిక పోలీసులు బయటకు తీసి ఖమ్మం ఆసుపత్రికితరలించారు. ఈ సమయం కొనిజర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్యమ ప్రస్థానం ఖమ్మం నుండి తీహార్ జైలుకు జైత్రయాత్ర

**2013లో కెన్నాట్ ప్లేస్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు..**

**13 ఏళ్ల తర్వాత 11 మంది నీ నిర్దోషులుగా తేల్చిన డిల్లి రౌస్ రెవెన్యూ కోర్టు**

**కరుడుగట్టిన క్రిమినల్స్ తో జైలు జీవితం గడిపిన జర్నలిస్టు,ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి ఉపేందర్**

*ఖమ్మం జనవరి 12, ప్రభాత వార్త:*

ఖమ్మం జిల్లా విద్యార్థి ఉద్యమ ప్రస్థానం క్షేత్ర స్థాయి నుండి తీహార్ జైలు వరకు జైత్ర యాత్రను కొనసాగింది. 2013లో జాతీయ విద్యా రంగ సమస్యలు, ఉగ్రవాదని వ్యతిరేకంగా, కేరళ ఉమెన్ చాంది సోలార్ విద్యుత్ స్కామ్ పై కేరళ హౌస్, జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాకు ఎస్ ఎఫ్ ఐ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ పిలుపునిచ్చింది. ధర్నా లో ప్రస్తుత ఎంపీ రాజ్య సభ సభ్యులు, ఆనాటి అఖిల భారత అధ్యక్షులు వి శివదాసన్,ఖమ్మం జిల్లా కు చెందిన ప్రస్తుత జర్నలిస్ట్ అప్పటి ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల ఉపేందర్ మరియు జేఎన్టీయూ విద్యార్థులతో సహా పలువురు 11 మంది అరెస్టు చేసి కెనాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, తిహార్ జైలుకు తరలించారు.13 ఏళ్ళ సుదీర్ఘ కాలం విచారణ జరిపిన ఢిల్లీ రౌస్ రెవెన్యూ కోర్టు 2025 జనవరి 9 న 11 మంది నీ నిర్దోషులుగా తేల్చి తీర్పు ఇచ్చింది. ఖమ్మం జిల్లా నుండి తీహార్ జైలు కి వెళ్ళిన ఏకైక వ్యక్తి ఉపేందర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా గార్ల మండలం మారుమూల గ్రామం పిని రెడ్డి గూడెం లో జన్మించి పాఠశాల విద్యను ఖమ్మం బజార్ పాఠశాలలో పూర్తి చేసి ఇంటర్,డిగ్రీ శీలం సిద్ధారెడ్డి కళాశాలలో పూర్తి చేసి కాకతీయ యూనివర్సిటీ ద్వారా పీజీ, బీఈడీ పూర్తి చేశారు. పదో తరగతి పూర్తయ్యాక భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ )చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై 2002 నుండి 2015 వరకు పాఠశాల,కళాశాల, హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడారు. విద్యార్థి పోరాటంలో భద్రాచలం నుండి ఖమ్మం నగరం లోని అన్ని స్టేషన్లలో దాదాపు 22 కేసుల నమోదు కబడ్డాయి. తీహార్ జైలు కేసుతో సహా ఖమ్మంలో నమోదైన ఏ ఒక్క కేసు కూడా ఉపేందర్ దోషి గా నిర్ధారించలేకపోయాయి. ఖమ్మం జిల్లా చరిత్రలో ఇప్పటివరకు తీహార్ జైల్లో ఈ ఒక్కరు కూడా జైలు జీవితం గడిపినట్టు రికార్డులో లేదు. కానీ విద్యార్థి ఉద్యమం పోరాటంలో ఖమ్మం జిల్లా నుండి 23 రోజులు జైలు జీవితం కారుడగట్టిన క్రిమినల్స్ తో జైలు జీవితం గడిపారు.అనంతరం కండిషన్ బెయిల్ ద్వారా విడుదల అయ్యి నిరంతరాయంగా కోర్టు వాయిదాలకు ఢిల్లీ రౌస్ రెవెన్యూ కోర్టు కు హాజరయ్యారు. హై కోర్టు న్యాయవాది సుభాష్ చంద్రన్, మాజీ ఎస్ ఎఫ్ ఐ కేంద్ర కమిటీ సభ్యులు, న్యాయవాది కృష్ణ ఎల్ ఆర్,40 మంది పోలీసులను , సాక్షుల అభియోగాలను తిప్పికొట్టారు. అప్పటి సిపిఎం పోలిటీబ్యూరో సభ్యులు , సునీల్ చోప్రా బృందాకరత్ ప్రత్యేకంగా అభినంది సత్కరించారు. అప్పటికైనా ఇప్పటికైనా అదిరింది లేదు బెదిరిది లేదు: జర్నలిస్టు ఉపేందర్ ఎస్ఎఫ్ఐ ఇచ్చిన స్ఫూర్తితో అన్యాయాన్ని ప్రశ్నించడం కోసం ఎన్ని కేసులు పెట్టిన, ఎన్ని నిర్బంధాలను ప్రయోగించిన అదిరేది, బెదిరేది లేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న ప్రజా జీవితాల్లో మార్పులు లేవాన్నారు. సమస్త సమాజ స్థాపన కోసం దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరప్రాయంగా ఏ రంగంలో ఉన్న ప్రశ్నించే తత్వాన్ని వదలబోనున్నారు. మమల్ని తీహార్ జైల్లో ఉన్న ప్రొఫెషనల్ కిల్లర్స్ తో నిర్భయ రేపిస్టులతో సమానంగా ఒకే బ్యారక్ వేయడం కొంతా బాధించిందనీ అన్నారు. జైల్లో భగత్ సింగ్ ,చేగువేరా, లెనిన్ కారల్ మార్క్స్, సుందరయ్యా లాంటి మహనీయులు పుస్తకాలు చదువుతూ మరింత స్ఫూర్తి పొందామని గుర్తు చేశారు



# ఘనంగా ప్రియాంక జన్మదిన వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి**

*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి*

అఖిలభారత కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి వాయనాడు ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ లు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ప్రియాంక గాంధీ వాద్రా కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ లతో కలిసి మాట్లాడుతూ ప్రియాంక గాంధీ సేవలు ఈ దేశానికి ఎంతో అవసరమని, తన అన్న రాహుల్ గాంధీతో భారత్ జోడో యాత్ర, ,భారత్ న్యాయ యాత్రతో దేశం అంతా పర్యటించి ప్రజా సమస్యల ను కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను దేశ ప్రజల ముందు ఎండగట్టారని వారు పేర్కొన్నారు . ముందుచూపు ఉన్న నాయకత్వం లక్షణాలు కలిగిన నాయకురాలు



శ్రీమతి ప్రియాంక గాంధీ వాద్రా అని వారు అన్నారు. పార్లమెంట్ సభ్యులుగా సభలో అధికారపక్ష పార్టీని ప్రశ్నల వర్షంతో ఇరుకులు పెట్టే విధానం, దేశ ప్రజలను ఆకట్టుకుంటుంది అన్నారు. అట్లాంటి నాయకురాలు మన పార్లమెంట్లో ఉండటం అవసరం అన్నారు . రాహుల్ గాంధీ కి చేదోడు వాదోడుగా ఉండి మరిన్ని సేవలు అందించాలని, వారు ఉన్నతమైన స్థాయిలో మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. మహిళా, ఐ ఎన్ టి యు సి, సేవాదళ్, కిసాన్ కాంగ్రెస్, ఎస్సీ సెల్ అద్యక్షులు దొబ్బల సౌజన్య, కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, పల్లెబోయిన భారతిచంద్రం, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, మద్దినేని రమేష్, లక్ష్మయ్య, జిల్లా ఉపా గజ్జెల్లి వెంకన్న, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, బెజ్జం గంగాధర్, నగర కాంగ్రెస్ నాయకులు తూములూరి లక్ష్మీనరసింహారావు, కల్వకుంట్ల గోపాల్, బండి నాగేశ్వరరావు, భిక్షపతి రాథోడ్, సురేష్ నాయక్, న్యాకారపు వేంకటేశ్వరరావు, బోజేడ్ల సత్యనారాయణ, బచ్చలికూర నాగరాజు, కందుల శ్రీను, బడేమియా, జాని, పాషా, భవాని, రమాదేవి, చల్లా ప్రతీభరెడ్డి, జ్యోతి, చంద్రకళ, శ్రీలేఖ, లక్ష్మి, సమీరా, శ్రీశైలం, సాదే శంకర్, ఆలె సాయి కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# నేడు మంచు కొండలో లిఫ్ట్ ఇరీ గేషన్ కు శంకుస్థాపన

**హాజరు కానున్న మంత్రులు**

*రఘునాథపాలెం జనవరి 12 ప్రభాత వార్త*



రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో ఎత్తిపోతల పథకానికి సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ శంకుస్థాపన మహోత్సవానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరు కాలున్నారు. ..రఘునాథ పాలెం మండలంలో పరవళ్ళు తొక్కనున్న కృష్ణ మ్మ ఖమ్మం నియోజక వర్గ పరిధిలో ఉన్న సెమీ అర్బన్ ప్రాంతం. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ గా మారిన తరువాత కూతవేటు దూరంలో రఘునాథ పాలెం మండలం ఉండటం తో భూములు ధరలు ఎకరం కోటి రూపాయలు దాటింది. చక్కటి సారవంతమైన భూములు రోడ్ సౌకర్యం ఉన్నా సాగు నీరు లేక రైతాంగం అవవస్థలు దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేసిన తుమ్మల గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రఘు నాథపాలెం సాగు నీటి కలను సాకారం చేస్తాననే వాగ్దానం చేశారు తుమ్మల. ఏడాది లోపే సాగునీటి కల సాకారం అయ్యేలా మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కు శ్రీకారం చుట్టారు తుమ్మ లమంచుకొండ లిఫ్ట్ ఏర్పాటు ఇలా. వెంకటాయ పాలెం సాగర్ ఎడమ కాలువ డీప్ కట్ వద్ద లిఫ్ట్ మోటారు పంప్ హౌస్ ఏర్పాటు చేసి అక్కడ నుంచి పైఫ్ లైన్ ద్వారా కృష్ణ జలాలు మంచుకొండ వద్ద డిస్ట్రిబ్యూషన్ పంప్ హౌస్ నిర్మాణం చేసీ అక్కడ నుంచి మండలం లో 35 చెరువులకు గ్రావిటీ గా పైప్ లైన్ ద్వారా చెరువులునింపుతారు సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు పొలం బాట పట్టేలా ప్రజా పాల న...సీఎం రేవంత్ రెడ్డి పాలనలో యావత్ దేశంలో ఎక్కడా లేని విధంగా రుణమాఫీ చేసి సీఎం రేవంత్ ...సాగునీరు కల్పన ఉచిత విద్యుత్....రుణమాఫీ రైతు భరోసా రైతు భీమా పథకాలు సన్న ధాన్యం బోనస్ తో సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు సైతం పొలం కొని సాగు బాట పటారు. రఘు నాథ పాలెం మండలం సాగు నీటి కలను సాకారం చేస్తూ మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం తో రఘు నాథ పాలెం మండలం అపర భగీరథుడు లా తుమ్మల చరిత్రలో నిలుస్తారని రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుకు శుభాకాంక్షలు

*ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి*



ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా రెండవ సారి ఎంపికైన శ్రీమతి దోబ్బల సౌజన్య కి నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ శుభాకాంక్షలు తెలియ చేసారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన కార్యక్రమంలో దొబ్బల సౌజన్య కి బొకే అందించి, శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియ చేసారు, ఈ సన్మాన కార్యక్రమంలో బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ అధ్యక్షురాలుగా బాధ్యతలు నిర్వహించిన సౌజన్య జిల్లాలో ఉన్న మహిళా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కష్టసుఖాలలో వారికి వెన్నుదన్నుగా నిలిచి, అనేక ధర్నాలు ,రాస్తారోకోలు నిర్వహించి ఆనాటి అధికార పార్టీ టీఆర్ఎస్ ను దీటుగా ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి తన వంతు పాత్ర పోషించారు అన్నారు,. పార్టీలో కార్యకర్తగా ఉండడానికే భయపడి ఇంట్లో నుంచి బయటికి రాని పరిస్థితుల్లో ఒక మహిళగా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాల పట్ల తనదైన శైలిలో నిరసనలు ధర్నాలు నిర్వహించి ఫైర్ బ్రాండ్ గా నిలిచారని పేర్కొన్నారు. మహిళ లు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై పోరాడి కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూలత పెంచేలా చేశారు, ఆమె అంకితభావాన్ని గుర్తించిన సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీ మరొకసారి జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలుగా అవకాశం కల్పించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జల వెంకన్న, గజ్జి సూర్యనారాయణ ప్రధాన కార్యదర్శి భమ్మిడి శ్రీనివాస రావు, నగర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు సంపటం నరసింహారావు, త్రీ టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు దేశబోయిన శ్రీశైలం తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు. .